www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

## ఢిల్లీలోఅసెంబ్లీ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకున్నరాహుల్ గాంధీ



2

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 247 | గురువారం | 06- 02 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4




# ముగిసిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు

- ఆమ్ ఆద్మీ పార్టీకి, బీజేపీకి మధ్య పోరు
- గెలుపుపై గట్టి ధీమాతో ఆప్, బీజేపీ
- ఎగ్జిట్ పోల్స్ జోస్యం.. కమల వికాసం

**తొలిఅడుగు, న్యూఢిల్లీ :** నువ్వా-నేనా అనే రీతిలో 'ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల' యుద్ధం ముగిసింది. భారీగా పోలింగ్ నమోదు కావడంతో ప్రధాన పార్టీలైన ఆప్, బీజేపీ గెలుపుపై గట్టి ధీమాతో ఉన్నాయి. మరోవైపు.. పోలింగ్ ముగిసిన క్షణాల్లోనే ఎగ్జిట్ పోల్స్ అంచనాలు మొదలయ్యాయి. 27 ఏళ్ల తర్వాత బీజేపీ అధికారంలోకి రానున్నట్టు మెజారిటీ 'ఎగ్జిట్ పోల్స్' అంచనా వేశాయి. ఆప్, బీజేపీ మధ్య గట్టిపోటీ ఉంటుందని మ్యాట్రిజ్ సంస్థ చెప్పింది. కాంగ్రెస్ మాత్రం ఒకటి, రెండు సీట్లతో సరిపెట్టుకోవాల్సి వస్తుందని తేల్చేశాయి. మొత్తం 70 అసెంబ్లీ స్థానాల్లో 39 ఆమ్ ఆద్మీ పార్టీ ఖాతాలో పడనున్నాయని కేకే సర్వే స్పష్టం చేస్తుంది. ఇక బీజేపీ మాత్రం 22 స్థానాలనే గెలుచుకోనుందని వెల్లడించింది. బీజేపీ మాత్రం 8 నుంచి 22 సీట్లు మధ్య గెలుచుకొంటుందని తెలిపింది. అయితే మొత్తం 9 స్థానాల్లో మాత్రం ఆమ్ ఆద్మీ పార్టీకి, బీజేపీకి మధ్య పోరు రసవత్తరంగా జరగనుందని తెలిపింది. దీంతో ఈ రెండు పార్టీలో ఏదో ఒకటి.. ఈ స్థానాల్లో విజయ కేతనం ఎగురవేస్తుందని కేకే సర్వే వివరణ ఇచ్చింది. వీటిలో ఆరు మాత్రం ఆప్ గెలుచుకోనే అవకాశం ఉందంది. మూడు స్థానాల్లో మాత్రం బీజేపీ గెలిచే అవకాశముందని సోదాహరణగా వివరించింది. మొత్తం 70 అసెంబ్లీ సీట్లలో ముస్లింలకు 10 స్థానాలుంటే.. వాటిలో రెండింటిలో మాత్రమే బీజేపీ గెలిచే అవకాశముందంది. అలాగే ఎస్సీ స్థానాల్లో సైతం రెండింటిలో బీజేపీకి విజయవకాశాలున్నాయని తెలిపింది. ఇక న్యూఢిల్లీ అసెంబ్లీ స్థానం నుంచి బరిలో దిగిన అరవింద్ కేజ్రీవాల్, జంగ్‌పుర నుంచి పోటీ చేస్తున్న మనీష్ సిసోడియా, కల్కాజీ నుంచి ఎన్నికల్లో నిలబడిన అతిషీలలో.. ఎవరైనా గెలువ వచ్చు.. లేదా ఓటమి పాలయ్యే అవకాశముందని పేర్కొంది. ఎందుకంటే.. ఈ మూడు స్థానాల్లో బీజేపీ చాలా బలంగా ఉందని స్పష్టం చేసింది. ఇంకా చెప్పాలంటే.. మనీష్ సిసోడియా, అతిషీలు ఓటమి తప్పదని కేకే సర్వే జోస్యం చెప్పింది. చిట్ట చివరిగా ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ 44 స్థానాలను గెలుచుకొంటుంది. బీజేపీ మాత్రం 26 స్థానాల్లో విజయ కేతనం ఎగరవేస్తుందని కేకే సర్వే కుండ బద్దలు కొట్టింది. ఫిబ్రవరి 8వ తేదీన ఈ ఎన్నికల ఓట్ల లెక్కింపు జరగనుంది.

తెలుగు రాష్ట్రాల్లో ఎక్స్‌ప్రెస్ రైళ్లకు

## అదనపు హాల్ట్‌లు



2

**తొలిఅడుగు, చెన్నై:** ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల్లో పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లకు అదనపు హాల్ట్ కల్పించినట్లు దక్షిణ రైల్వే ఒక ప్రకటనలో తెలిపింది. నెం. 12522 ఎర్నాకుళం -బరౌని

## రక్షణ మంత్రితో నారా లోకేష్ కీలక భేటీ



**తొలిఅడుగు, న్యూఢిల్లీ :** ఏపీ ఐటీ, విద్య, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్.. కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తో ఢిల్లీలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో అభివృద్ధి

2

## మహా కుంభమేళాలో పవిత్ర స్నానం ఆచరించిన ప్రధాని మోదీ



**తొలిఅడుగు, న్యూఢిల్లీ :** ఈరోజు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళా వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాజాగా సంగం ఘాట్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆపై పవిత్ర స్నానం చేశారు. ఈ క్రమంలో ప్రధాని మోదీ చేతిలో రుద్రాక్ష జపమాల పట్టుకుని మంత్రాలు జపిస్తూ సంగమంలో స్నానం ఆచరించారు. దీనికి ముందు ప్రధాని మోదీ గంగా, యమునా, సరస్వతి నదుల పవిత్ర సంగమ స్థలానికి చేరుకోవడానికి సీఎం యోగితో కలిసి పడవలో సంగం ఘాట్‌కు చేరుకున్నారు. మోదీ సంగం ఘాట్‌కు చేరుకున్న వెంటనే, మోదీ మోదీ అంటూ అక్కడి ప్రజలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

సామాజిక న్యాయానికి ప్రజా ప్రభుత్వం

# కట్టుబడి ఉంది

- కుల గణనతో తెలంగాణ వైపు చూస్తున్న దేశం
- సామాజిక, ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల్లో కుల గణన సర్వే సమాచారం వాడుతాం
- కుల గణనలో పాల్గొనని వాళ్లు మళ్లీ వివరాలు ఇవ్వొచ్చు.
- కుల గణనకు మెండుగా సహకరించిన ప్రజలకు, మీడియాకు కృతజ్ఞతలు



**తొలిఅడుగు, హైదరాబాద్ :** కులగణన సర్వే విజయవంతంగా పూర్తి చేసి అసెంబ్లీలో ప్రవేశపెట్టడంతో దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తున్నదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సామాజిక న్యాయం అమలుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజా ప్రభుత్వం నిర్వహించిన కుల గణన సర్వే సమాచారాన్ని ప్రభుత్వ

2

## బెంగళూరుకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి



**తొలిఅడుగు, బెంగళూరు:** యూనివర్సిటీ ల స్వయం ప్రతిపత్తి విషయంలో కేంద్రప్రభుత్వం తీసు కున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బెంగళూరులో గురువా రం ప్రత్యేక కార్యక్రమం చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక సీఎం సిద్దరామయ్య తోపాటు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొననున్నట్లు తెలు స్తోంది. ఉన్నత విద్యాశాఖ ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయాల ధన సహాయ కమిషన్ వెలువరించిన నియమావళి గురించి నగరంలోని ఐటీసీ విండ్సర్ మానర్ హోటల్ లో ప్రత్యేక సదస్సు నిర్వహించనున్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో లక్షల కోళ్లు మృత్యువాత

ఆందో ళనలో పౌల్ట్రీ రైతులు



**తొలిఅడుగు, డెస్క్ :** తెలుగు రాష్ట్రాల్లోని పౌల్ట్రీ ఫామ్స్‌ను అంతుచిక్కని వైరస్ అల్లాడిస్తోంది. రోజూ వేలాది సంఖ్యలో కోళ్లు చనిపోతుండటంతో.. పౌల్ట్రీ రైతులు తలలు పట్టుకుంటున్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో పౌల్ట్రీ ఫారాలు వద్ద గుట్టలు గుట్టలుగా మృతి చెందిన కోళ్లు దర్శనమిస్తున్నాయి.. ఒక్కొక్క పౌల్ట్రీ ఫారం వద్ద సుమారు రోజుకు పదివేల కోళ్లు మృతి చెందుతున్నాయి. ఉమ్మడి పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాల్లో పౌల్ట్రీ రంగం అల్లాడిపోతుంది. కోళ్లు మృత్యువాత పడుతుండటంతో పౌల్ట్రీ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. గత 15 రోజుల్లో ఉమ్మడి జిల్లాలో 40 లక్షల కోళ్లు చనిపోయాయి. బాదంపూడి,

2

## క్రికెటర్ గొంగిడి త్రిషకు రూ.కోటి నజరానా



**తొలిఅడుగు, హైదరాబాద్ :** అండర్-19 ప్రపంచ కప్ లో అద్భుతంగా రాణించిన క్రికెటర్ గొంగడి త్రిషను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. జట్టును విజయ తీరాలకు చేర్చిన ఆమెకు రూ.కోటి

2

## మత్తు పదార్థాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



**తొలిఅడుగు, హైదరాబాద్ :** తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్(టీఎస్ జేయు) ఆధ్వర్యంలో డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం త్వరలో చేపట్టబోతున్న 2కే రన్ కార్యక్రమ ప్రచార

2

# రక్షణ మంత్రితో నారా లోకేష్ కీలక భేటీ

మొదటిపేజీ తరువాయి కార్యాచరణలు, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేపట్టిన కార్యక్రమాలను రాజ్ నాథ్ సింగ్‌కి వివరించారు. డిఫెన్స్ రంగం పరికరాల తయారీలో పెద్ద ఎత్తున పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలు వస్తున్న నేపథ్యంలో కొన్ని యూనిట్లు ఏపికి వచ్చేలా సహకరించాలని కోరారు. కేంద్రం అందించిన సహకారంతో రాష్ట్ర రాజధాని అమరావతి పనుల పురోగతి, పోలవరం పనులు సాగుతున్న తీరును రాజ్ నాథ్‌కి తెలిపారు. ఈ భేటీకి టీడీపీ నేతలు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని, శ్రీనివాస వర్మ, లావు శ్రీకృష్ణ దేవరాయలుతో పాటు మరి కొందరు కేంద్ర మంత్రులు హాజరయ్యారు. ఈ భేటీలో మంత్రి లోకేష్, గత ప్రభుత్వాన్ని ఉద్దేశించి పలు అంశాలను కూడా ప్రస్తావించారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అస్తవ్యస్తంగా మార్చిందని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం అభివృద్ధి పనులను దశలవారీగా ముందుకు తీసుకువెళ్తుందన్నారు. గత ప్రభుత్వ హైడ్రోజన్ విధానాల వల్ల రాష్ట్రం రూ. 10 లక్షల కోట్ల అప్పులలో చిక్కుకుపోయిం దన్నారు. కానీ ఇప్పుడు కేంద్రం రాష్ట్రానికి ఆక్సిజన్ అందిస్తోందని లోకేష్ అన్నారు. రాష్ట్ర అభివృద్ధి విషయంలో కేంద్రం సహకారాన్ని అందిస్తున్నందుకు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధాని మోదీ వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా ఏపీని అభివృద్ధి బాటలో



నడిపించేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోందని మంత్రి రాజ్ నాథ్ సింగ్‌కు వివరించారు. ఈ భేటీ అనంతరం రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, రాష్ట్ర అభివృద్ధి కోసం అవసరమైన సహాయాన్ని ఇస్తామని

# తెలుగు రాష్ట్రాల్లో లక్షల కోళ్లు మృత్యువాత

మొదటిపేజీ తరువాయి

రేలంగి, మొగల్లు, పెద్ద తాడేపల్లి, దువ్వ వేల్పూర్, తణుకు, గుమ్మనిపాడు ప్రాంతాలలో కోళ్లు ఎక్కువగా చనిపోతున్నాయి. ఒక్కొక్క పౌల్ట్రీ ఫామ్ దగ్గర రోజుకు దాదాపు పదివేల కోళ్లు చనిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లక్షలాది కోళ్ల మృతితో పశు సంవర్ధన శాఖ అధికారులు రంగంలోకి దిగారు. శాంపిల్స్ సేకరించి భోపాల్‌లోని హై సెక్యూరిటీ ల్యాబ్ కు పంపారు. మరిన్ని కోళ్లకు వైరస్ సోకకుండా రైతులు చనిపోయిన కోళ్లను బహిరంగ ప్రదేశంలో పడేయకుండా పాతిపెట్టాలని సూచిస్తున్నారు. వేల



రూపాయల నుంచి లక్షల రూపాయలు విలువచేసే పందెం పుంజుల సైతం వైరస్ బారిన పడి మృత్యువాత పడ్డాయి. రాష్ట్రవ్యాప్తంగా కోళ్ల ఫారాలలో ఎనిమిది కోట్ల బ్రాయిలర్ కోళ్లు, ఇళ్లలో రెండు కోట్ల నాటు కోళ్లు ఉన్నాయని అధికారులు తెలిపారు. దేశీయ కోళ్ల కంటే కోళ్ల ఫారం కోళ్లలోనే మరణాలు ఎక్కువగా ఉన్నాయి.

– ఇక తెలంగాణ విషయానికి వస్తే ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గంలో వేలాది బాయిలర్ కోళ్లు చనిపోతున్నాయి. అంతుచిక్కని వైరస్‌తో సత్తుపల్లి, కల్లూరు, వివిమ్ బంజరలోని పౌల్ట్రీ ఫామ్స్‌లో కోళ్లు చనిపోతున్నాయి. కోళ్ల మృతిపై రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తీవ్ర నష్టం వస్తుందని.. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని కోరుతున్నారు. అటు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోనూ అంతుచిక్కని వ్యాధితో కోళ్లు మృత్యువాత పడుతున్నాయి. బిర్కూర్, పోతంగల్, భీమ్‌గల్ మండలాల్లో వేలాది కోడి పిల్లలు చనిపోయాయి. వైరస్ ఒక్కొక్కటిగా.. అన్ని పౌల్ట్రీ ఫామ్స్‌కు వ్యాపిస్తుండటంతో.. తీవ్ర ఆందోళనలో ఉన్నారు పౌల్ట్రీ రైతులు. వైరస్ ఏంటో కనిపెట్టి.. దానికి సంబంధించిన వ్యాక్సిన్ పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# సామాజిక న్యాయానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది

మొదటిపేజీ తరువాయి విధానపరమైన నిర్ణయాలకు, సామాజిక పరంగా తీసుకునే నిర్ణయాలకు తప్పనిసరిగా వాడుకుంటామని స్పష్టం చేశారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడారు. రాష్ట్రంలో కుల గణన సర్వే జరుగొద్దని కుట్ర దారులు తప్పుడు ప్రచారం చేసి సర్వేలో పాల్గొనద్దని పిలుపు ఇచ్చినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనను అర్థం చేసుకొని సర్వే విజయవంతం కావడానికి ప్రజలు సహకరించి దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టారన్నారు. కొన్ని దశాబ్దాలుగా కొన్ని వర్గాల ప్రజలు ఎదురు చూస్తున్న కుల గణన సర్వే పూర్తి చేసి చట్టసభలో ప్రవేశపెట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. కులగణన చాలా పారదర్శకంగా, శాస్త్రీయంగా జరిగిందని వివరించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చడానికి కుల గణన సర్వే మొదలుపెట్టడానికి సుదీర్ఘంగా కసరత్తు చేశామని వివరించారు. 4 ఫిబ్రవరి 2024 న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కోసం క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని, 16 ఫిబ్రవరి 2024న అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేశామన్నారు. 10 అక్టోబర్ 2024 న సర్వే కోసం జీవో విడుదల చేశామన్నారు.సర్వే పర్యవేక్షణకు సీనియర్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధ్యక్షతన 19 అక్టోబర్ 2024 న సబ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాను 150 కుటుంబాలతో కూడిన ఎన్యూమరేషన్ బ్లాక్ గా విభజించి తద్వారా 94,261 బ్లాక్ లను ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1, 03, 889 ఎన్యుమరేటర్లు మరియు సూపర్వైజర్లను నియమించి వారికి శిక్షణ ఇచ్చి నిరంతరం ఈ ప్రక్రియ విజయవంతంగా పూర్తి కావడం కోసం జిల్లా అడిషనల్ కలెక్టర్లను నోడల్ అధికారిగా నియామకం చేసి, జిల్లా కలెక్టర్ల నిరంతరం పర్యవేక్షణ చేసే విధంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మానిటరింగ్ చేసి పకడ్బందీగా సర్వే పూర్తి చేశామని వివరించారు.ఈ సర్వే రాష్ట్రంలోని ప్రజల వివిధ రకాల స్థితిగతులపై ఫుల్ బాడీ చెకప్, ఒక ఎక్సరే లాంటిదన్నారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో ఉందని ఈ సర్వే స్పష్టం చేస్తుందన్నారు. గత కులగణన సర్వేలో పాల్గొనని వారు ఇప్పుడు ఆసక్తి కనబరిచి సమాచారం ఇస్తే తీసుకునేందుకు ప్రభుత్వ సిద్ధంగా ఉన్నదని వెల్లడించారు. ఈ కులగణన సర్వే దశాబ్దాలుగా ప్రజలు ఎదురుచూస్తున్న సమస్యల పరిష్కార మార్గం చూపించే ప్రక్రియగా ఉపయోగపడుతుందన్నారు. మరి కొద్ది రోజుల్లోనే మీడియా మిత్రుల సమావేశం నిర్వహించి కుల గణన సర్వేకు సంబంధించిన అంశాలను డిటైల్ గా ప్రజెంటేషన్ చేసి ప్రజల ముందు ఉంచుతామన్నారు. సర్వే సక్సెస్ కావడానికి మెండుగా సహకరించిన ప్రజలకు, మీడియా మిత్రులకు, శాస్త్రీయంగా సర్వే చేసిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి, ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ ఉన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో ఎక్స్‌ప్రెస్ రైళ్లకు అదనపు హాల్ట్‌లు

రక్షిసాగర్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 7వ తేదీ నుంచి చీరాల స్టేషన్‌లో ఆగనుంది. నెం.16004 నాగర్‌సోల్-డా.ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ ఎక్స్‌ప్రెస్ మహబూబ్‌నగర్‌లోను, నెం.22101 లోకమాన్య తిలక్ టెర్మినస్-మదురై ఎక్స్‌ప్రెస్ గుత్తిలో, నెం. 11017 లోకమాన్య తిలక్-కారైక్కాల్ ఎక్స్‌ప్రెస్ గుత్తి, తాడిపత్రి, నెం.22669 ఎర్నాకుళం-పాట్నా సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఖమ్మం, నెం.12656 డా.ఎంజీఆర్ చెన్నై సెంట్రల్-అహ్మదాబాద్ నవజీవన్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ పెద్దపల్లి రైల్వేస్టేషన్‌లో ఆగనున్నాయి. అలాగే, నెం.12655 అహ్మదాబాద్- చెన్నై సెంట్రల్ నవజీవన్ ఎక్స్‌ప్రెస్, నెం.12611 సెంట్రల్-హజ్రత్ నిజాముద్దీన్ గరీభ్ రథ్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు వరంగల్, నెం.12603 చెన్నై సెంట్రల్-హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికుడి, మిర్యాలగూడ, నల్గొండ, నెం.17643 చెంగల్పట్టు-కాకినాడ పోర్ట్ సర్కార్ ఎక్స్‌ప్రెస్ మంగళగిరి, న్యూ గుంటూరు రైల్వేస్టేషన్‌లో ఆగుతాయని దక్షిణ రైల్వే తెలిపింది.

-ఎక్స్‌ప్రెస్ రైళ్లకు అదనపు బోగీలు...

నెం.22624/22623 మదురై-తాంబరం-మదురై సూపర్ ఫాస్ట్ రైళ్లకు ఈ నెల 6 నుంచి 20వ తేదీ వరకు అదనంగా రెండు ఏసీ త్రీ టైర్, రెండు జనరల్ సెకండ్ క్లాస్ బోగీలు అనుసంధానం చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

# ఢిల్లీలోఅసెంబ్లీ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకున్నరాహుల్ గాంధీ

**తొలిఅడుగు,, న్యూఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కొనసాగుతోంది. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా..



ఢిల్లీ ప్రజలు ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాలకు తరలివస్తున్నారు. పలువురు రాజకీయ నాయకులు కూడా తమ ఓటును వినియోగించుకుంటున్నారు. కొద్దిసేపటిక్రితం కాంగ్రెస్ అగ్రనాయకుడు, ఎంపీ రాహుల్ గాంధీ ఓటు వేశారు. నిర్మాణ్ భవన్‌లోని పోలింగ్ కేంద్రంలో రాహుల్ తన ఓటు హక్కు వినియోగించుకున్నారు.ఇక, కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. శాంతినికేతన్ కేంద్రంలో కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పురీ ఓటు వేశారు.అలాగే, ఆప్ నేత మనీశ్ సిసోదియా తన సతీమణితో కలిసి ఓటు వేశారు. ఢిల్లీ బిజెపి అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా.. మయూర్ విహార్‌లోని పోలింగ్ కేంద్రంలో తన సతీమణితో కలిసి ఓటు వేశారు. సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ కొనసాగనుంది.

# లక్ష్యంతో జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదంపై పోరును ఉధృతం చేయాలి

**తొలిఅడుగు, న్యూఢిల్లీ :** 'చొరబాటు రహితం' చేయాలనే లక్ష్యంతో జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదంపై పోరును ఉధృతం చేయాలని భద్రత సంస్థలు అన్నిటినీ కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా బుధవారం ఆదేశించారు. జమ్మూ కాశ్మీర్‌లో భద్రత పరిస్థితిపై ఢిల్లీలో రెండు రోజుల్లో రెండు ఉన్నత స్థాయి సమీక్ష సమావేశాలకు అమిత్ షా అధ్యక్షత వహిస్తూ, నరేంద్ర మోదీ ప్రభుత్వం స్థిరంగా, సమన్వయంతో సాగిస్తున్న కృషి కారణంగా ఆ కేంద్రపాలిత ప్రాంతంలో ఉగ్ర వాతావరణం బలహీన పడిందని కూడా చెప్పారు. 'చొరబాటు రహితం'గా ఆ ప్రాంతాన్ని మార్చాలనే లక్ష్యంతో ఉగ్రవాదంపై పోరును ఉధృతం చేయవలసిందని అన్ని భద్రత సంస్థలను హోమ్ శాఖ మంత్రి ఆదేశించినట్లు ఒక అధికార ప్రకటన వెల్లడించింది. 'ఉగ్రవాదుల ఉనికిని నిర్మూలించాలన్నది మన లక్ష్యం కావాలి' అని అమిత్ షా స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో ప్రభుత్వం జమ్మూ కాశ్మీర్ నుంచి ఉగ్రవాదాన్ని తుడిచిపెట్టడానికి కట్టుబడి ఉందని అమిత్ షా తెలిపారు. 'మాదకద్రవ్యాల వ్యాపారం ద్వారా ఉగ్రమూకలకు నిధుల సరఫరాను ఎటువంటి పరిస్థితుల్లోను అరికట్టవలసిందే' అని ఆయన స్పష్టం చేశారు. మంగళ, బుధవారాల్లో ఆర్మీ, పోలీస్, పారా మిలిటరీ దళాలు, ఇతర సంస్థల ఉన్నతాధికారులతో జమ్మూ కాశ్మీర్ భద్రత పరిస్థితిని హోమ్ శాఖ మంత్రి సమీక్షించారు. వరుసగా రెండు రోజుల్లో జమ్మూ కాశ్మీర్‌లో భద్రత పరిస్థితిపై హోమ్ శాఖ మంత్రి ఆవిధంగా కూలంకష చర్చలు జరపడం ఇదే ప్రథమం. ఈ సమావేశాలకు హాజరైనవారిలో జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, కేంద్ర హోమ్ శాఖ కార్యదర్శి గోవింద్ మోహన్, ఇంటలిజెన్స్ బ్యూరో (ఐబి) డైరెక్టర్ తపన్ దేకా, డిజిపి నళిన్ ప్రభాత్, ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, ఇతర సైనిక, పోలీస్, పౌర ఉన్నతాధికారులు ఉన్నారు. దక్షిణ కాశ్మీర్ కుల్గామ్ జిల్లాలో ఉగ్రవాద దాడి నేపథ్యంలో ఈ సమావేశాలు జరిగాయి. ఆ దాడిలో మాజీ సైనికుడు మంజూర్ అహ్మద్ వగే ప్రాణాలు కోల్పోగా, ఆయన భార్య, మేనకోడలు గాయపడ్డారు.

# క్రికెటర్ గొంగిడి త్రిషకు రూ.కోటి నజరానా

మొదటిపేజీ తరువాయి

నజరానాను ప్రకటించారు. బుధవారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లోగల సీఎం నివాసంలో త్రిష ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... భవిష్యత్ లో దేశం తరుపున మరింతగా రాణించాలని ఆకాంక్షించారు. ఇదే సమయంలో అండర్ 19 వరల్డ్ కప్ టీం మెంబర్ తెలంగాణ కు చెందిన ధృతి కేసరి కి రూ. 10 లక్షలు, టీం హెడ్ కోచ్ నౌషీన్,ట్రైనర్ షాలినికి పది లక్షల చొప్పున నజరానాను ప్రకటించారు. కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, శాట్స్ ఛైర్మన్ శివసేనా రెడ్డి, సీఎం సెక్రటరీ షానవాజ్ ఖాసీం, తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

మొదటిపేజీ తరువాయి పోస్టర్ ను బుధవారం తెలంగాణ సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ హరీష్ సెక్రటేరియట్ లోని తన ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్తు పదార్థాల నివారణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ కోసం ప్రజలను చైతన్యవంతం చేసే కార్యక్రమాన్ని చేపట్టిన తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులకు అభినందనలు తెలిపారు. జర్నలిస్టులు సామాజిక బాధ్యతగా సమాజంలోని రుగ్మతలను దూరం చేసేందుకు ప్రయత్నించడం అభినందనీయమన్నారు.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# గుండె నిండా గులాబీ జెండా...

- అవకాశం దక్కకపోయినా జెండా వదలని నేత
- దశాబ్దానికి పైగా గులాబీ పార్టీ కోసం కృషి
- పదేళ్లుగా గాంధీతో ఇబ్బందులు పడినా పార్టీ గెలుపు కోసం ఎనలేని కృషి
- విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లోకి రాక
- కష్టకాలంలోనూ పార్టీ కోసం శ్రమిస్తున్న యువనేత
- కేటీఆర్, కవితకు అత్యంత సన్నిహితుడిగా ఉన్నరవీందర్ యాదవ్
- పార్టీ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర
- యువనేతకే జై కొడుతున్న శేరిలింగంపల్లి

తొలి అడుగు శేరిలింగంపల్లి : హైదరాబాద్ అనగానే ఇప్పుడు అందరికి గుర్తుకు వచ్చేది హైటెక్ సిటీ కీలకమైన ఐటీ ప్రాంతమంతా శేరిలింగంపల్లి నియోజవర్గంలోకి వస్తుంది. ఈ ప్రాంతంలో ఉప్పెనలా యువనేత రవీందర్ యాదవ్ దూసుకు వస్తున్నారు. 20 ఏళ్లుగా భారాసలో కొనసాగుతూ పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తున్నారు. విద్యార్థి దశ నుంచే గులాబీ జెండా పట్టారు. ప్రత్యేక తెలంగాణ కోసం రోడ్డెక్కి ఆందోళన చేశారు. పార్టీ కార్యక్రమాలను జనంలోకి తీసుకువెళ్లడమే కాకుండా అన్ని తానై కార్యకర్తలకు అండగా నిలుస్తూ వస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎంతో మంది వస్తుంటారు.. అధికారం పోగానే పోతుంటారు. కానీ ఏళ్లుగా నమ్ముకున్న సిద్ధాంతం, ఆరాధ్య దైవంగా భావించే అధినేత కేసీఆర్ మాటలు శిరసా వహిస్తూ ముందుకు వెళ్తున్నారు. ఊహ తెలిసినప్పటి నుంచి చేతపట్టుకుంది గులాబీ జెండా.. మా గుండెల్లో కేసీఆర్ మాత్రమేనని స్పష్టం చేస్తుంటారు. అలాంటి నేతకు ఏళ్లుగా భారాస మొండి చెయ్యి చూపిస్తూ వస్తుంది. అందరికి ఆత్మీయుడుగా ఉన్నా.. రాజకీయ సమీకరణలతో పార్టీ మొదటి నుంచి అన్యాయం చేస్తోందన్న భావన స్థానిక ప్రజల్లో వ్యక్తం అవుతోంది. అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన అరికెపూడి గాంధీని గెలిపిస్తే.. అధికారం పోగానే కారు దిగి కాంగ్రెస్ లోకి వెళ్లారు. ఇప్పుడు శేరిలింగంపల్లిలో పార్టీకి పెద్ద దిక్కుగా రవీందర్ యాదవ్ ఉన్నారు. ఎన్ని కష్టాలు పడినా పార్టీ కోసం తన శక్తి వంచన మేర శ్రమిస్తున్నారన్న భావన స్థానిక ప్రజల్లో వ్యక్తం అవుతోంది. ఈ సారైనా రవీందర్ యాదవ్ కు కేసీఆర్ అవకాశం ఇస్తాడా..? అని జోరుగా చర్చించుకుంటున్నారు. కార్యకర్తలు మాత్రం సీనియర్ నేతగా పార్టీ కోసం విస్తృతంగా శ్రమిస్తున్న రవీందర్ యాదవ్ కు అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు.








**– విద్యార్థి దశ నుంచే గులాబీ జెండా.. గుండెల్లో కేసీఆర్**

విద్యార్థి దశ నుంచి రవీందర్ యాదవ్ నాటి టీఆర్ఎస్వీ నేటి బీఆర్ఎస్వీలో శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంఛార్జ్ గా ఉన్నారు. ఉద్యమంను స్థానికంగా బలోపేతం చేయడంలో రవీందర్ యాదవ్ ఎనలేని కృషి చేశారు. శేరిలింగంపల్లి అంటే ఎక్కువగా సెటిలర్స్ ఉంటారు. అలాంటి ప్రాంతంలోనూ పార్టీని బలంగా జనంలో ఉంచగలిగారు. 2014లో పార్టీ అధికారంలోకి వచ్చింది. ఆ తర్వాత అధికారంను చూసి వలసలు పెరిగాయి. గాంధీ సైతం అప్పుడే పార్టీలోకి వచ్చారు. వచ్చినప్పుడు కూడా పార్టీ నిర్ణయాన్ని రవీందర్ యాదవ్ శిరసావహిస్తూ కలిసి పని చేస్తూ ముందుకు వెళ్లారు. తర్వాత కొన్నాళ్ల నుంచే రవీందర్ యాదవ్ తో పాటుగా ఉద్యమకారులను అణిచివేసేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. కానీ రవీందర్ యాదవ్ తన సొంతగా పార్టీ కోసం పని చేస్తూ విజయం కోసం కృషి చేయగలిగారు.

**– ఉద్యమకారులకు అన్యాయం.. ఇప్పుడైనా న్యాయం జరిగేనా..?**

పదేళ్లుగా పార్టీ అధికారంలో ఉన్నా నమ్ముకున్న ఉద్యమకారులకు అన్యాయమే జరిగింది. వలస నేతలతో తీవ్ర ఇబ్బందులు పడినా ఏనాడు అధినేత కేసీఆర్ నిర్ణయాన్ని వ్యతిరేకించ లేదు. దాదాపు 20 ఏళ్లకు పైగా పార్టీ కోసం పని చేస్తూ జెండాను మోస్తున్నారు. ఇప్పుడు సామాన్య కార్యకర్తలా ప్రతీ దానిలో ముందుండి నడిపిస్తూ కార్యకర్తలకు భరోసాను ఇస్తున్నారు. ఇన్నాళ్లు అన్యాయం జరిగినా ఇప్పుడైనా న్యాయం జరుగుతుందని విశ్వాసంతో ముందుకు సాగుతున్నారు. కార్యకర్తలు సైతం రవీందర్ యాదవ్ కు న్యాయం చేయాలని కోరుతున్నారు.



**– సామాజిక సేవకునిగా...**

రవీందర్ యాదవ్ కేవలం రాజకీయాల కోసమే అనుకుంటే ఇప్పటికీ ఏదో ఒక పార్టీలో చేరి పదవి అనుభవించే అవకాశం లేకపోలేదు. కానీ నమ్మిన జెండా.. గుండెల నిండా విశ్వసించిన సిద్దాంతం.. అత్యంత అండగా నిలబడిన శేరిలింగంపల్లి ప్రజల మనోభావాలే ముఖ్యంగా రవీందర్ యాదవ్ అధికారం కోసం ఆరాటపడలేదు. అడ్డదారులు అసలే ప్రయాణించలేదు. గుండెల నిండా గులాబీ జెండాను నమ్ముకొని నియోజకవర్గం లో ప్రజలతో మమేకమయ్యారు. ఉద్యమానికి ఒక్కొక్కరిని సిద్ధం చేసిన తాను ఉద్యమ పార్టీని వీడలేదు. వాస్తవానికి రెండు పర్యాయాలు అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ రవీందర్ యాదవ్ కు సముచిత స్థానం ఇవ్వాలనుకుంటే అవకాశం ఉండే.. ఎందుకో ఆ అవకాశం దక్కలేదు. అయినా పార్టీకి నిబద్ధత గల సైనికునిలా కృషి చేశారు. అవతలి వ్యక్తికి పార్టీ టికెట్ ఇచ్చినా అధిష్టానం నిర్ణయాన్ని స్వాగతించి గులాబీ గెలుపు కోసం కృషి చేశాడే తప్పా ఆయన అలకబూనలేదు. పార్టీ గెలుపే తన గెలుపులా భావించాడు. ప్రస్తుతం నియోజకవర్గం లో అన్నీ తానై వ్యవహరించడం... హైదరాబాదులో నే అత్యంత ఖరీదైన బిజీగా ఉండే నగరంలో ఇప్పుడు రవీందర్ యాదవ్ గులాబీ పట్టు కోసం పట్టు బట్టారు. ఎక్కడా పట్టు కోల్పోకుండా తానున్నంటూ కార్యకర్తలకు భరోసా కల్పిస్తున్నారు. వివిధ సామాజిక సేవ కార్యక్రమాలతో ఆయన ప్రజలకు మరింత దగ్గర అవుతున్నారు. నియోజకవర్గం లో గులాబీ పార్టీ కోసం రవీందర్ యాదవ్ చేస్తున్న కృషికి కార్యకర్తలు... ప్రజల్లో ఆసక్తి నెలకొంది. సామాజిక సేవ గుణం కలిగిన రవీందర్ యాదవ్ అయితేనే తమకు కొండంత భరోసా అన్నట్లు ఇప్పుడు శేరిలింగంపల్లి ఆయనకు కొండంత మద్దతుగా నిలబడడానికి సిద్దమైంది. ఈ సారైనా అధిష్టానం యువనేత కష్టాన్ని గుర్తించాలని చర్చించుకుంటున్నారు. రెండు దశాబ్దాలుగా...20 ఏళ్లుగా ఒకే పార్టీలో ఏ అధికార పదవి లేకుండా



# ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం తెలిపిన నిరసనగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మ దగ్ధం

తొలిఅడుగు, చిన్నకోడూరు, ఫిబ్రవరి 05 : చిన్నకోడూరు మండలం కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం తెలిపిన నిరసనగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి చిన్న కోడూర్ గ్రామఅధ్యక్షుడు పిట్ల కృష్ణ ఆధ్వర్యంలో ఈరోజు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. మాల మహానాడు గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్ల శివరామకృష్ణ మరియు పిట్ల మల్లేశం, ఎలుక అనిల్ పిట్ల నర్సింలు గుడుమల్ల హనుమంతు కటకం రాజయ్య కటికం బాబు పిట్ల బాబు గుడిమల్ల పవన్ గుడిమల్ల విక్రమ్ మెరుగు రాజేష్ గడ్డమీద యాదగిరిఎలుక కిష్టయ్య మరియు మాల కుల సభ్యులందరూ పాల్గొనడం జరిగింది.



# నిత్యవసర వస్తువుల ధరలు నియంత్రించి నిరుద్యోగ సమస్యను పరిష్కరించే బడ్జెట్ గా మార్చాలి.

– సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి డిమాండ్



తొలిఅడుగు, జనగామ, ఫిబ్రవరి 05 : జనగామ. ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ను ప్రజలకు ఉపయోగపడే బడ్జెట్ గా మార్చి ప్రజలను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కనకా రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం రోజున జిల్లా కేంద్రంలో నెహ్రూ పార్క్ వద్ద ప్లే కార్డులతో నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా కనుక రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజల మీద భారాలు వేసి దేశ సంపదను దేశాన్ని దోచుకుంటున్న కార్పొరేట్ గద్దలకు దోచిపెట్టే విధంగా ఉందని అన్నారు ఓట్లు వేసిన ప్రజలను మరిచి దేశాన్ని దోచుకునే దోపిడిదారులకు రాయితీలు ఇవ్వడం సరైన కాదన్నారు . దేశానికి అన్నం పెట్టే రైతులకు గిట్టుబాటు ధర ఊసే లేదన్నారు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఈ బడ్జెట్ లో లేవన్నారు విద్య వైద్యం గాలికి వదిలేశారు అసంఘటితనంగా కార్మికులను ఆదుకునే విధంగా లేదు దళిత గిరిజనులకు కేటాయింపులు లేవన్నారు మహిళల రక్షణకు కావలసిన బడ్జెట్ లేదు వృత్తుల ఆధునికరణకు ఈ బడ్జెట్లో సరి అయిన ప్రతిపాదనలు లేవు ముఖ్యంగా నూట నలభై కోట్ల భారతీయులకు ఉపయోగపడే నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించడానికి ప్రణాళిక లేదన్నారు ఎన్నికల కోసం బీహార్ రాష్ట్రానికి నిధులు ఎక్కువ ఇచ్చి తెలంగాణ రాష్ట్రానికి నిధులు ఇవ్వకుండా మరోసారి అన్యాయం చేశారని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర బీజేపీ ప్రభుత్వం బడ్జెట్లో సవరణ చేసి ప్రజా ఉపయోగకరంగా ఉండేవిధంగా మార్చాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కార్యదర్శివర్గ సభ్యులు ఇర్రి అహల్య సాంబరాజు యాదగిరి బోట్ల శేఖర్ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి జోగు ప్రకాష్ సుంచు విజేందర్ పుత్కనూరి ఉపేందర్ బోడ నరేందర్ ఎండి అజారుద్దీన్ కళ్యాణం లింగం బాల్నే వెంకట మల్లయ్య బాలమణి ధర్మ బిక్షం సౌందర్య సుధాకర్ ఎండి మైవెల్లి రజిత జ్యోతి మమత రేణుక తదితరులు పాల్గొన్నారు.

# బాణాపురం బైపాస్ రోడ్డు పై అండర్ పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని సిపిఎం రిలే నిరాహార దీక్షలు 13 వ రోజు

– జిల్లా కలెక్టర్ స్పందించి బ్రిడ్జి సాంక్షన్ చేయించాలి



తొలిఅడుగు, జనగామ, ఫిబ్రవరి 05 : ఐద్వ మహిళా సంఘం జిల్లా నాయకులు చీర రజిత–భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు మేడ ఆనందం జనగామ పట్టణంలోని హైదరాబాద్ ఎన్హెచ్ బైపాస్ రోడ్డు మీద అండర్పాస్ బ్రిడ్జిని తప్పనిసరి వెంటనే నిర్మించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహా దీక్షలు సోమవారం 13 వ రోజు మహిళా సంఘం జిల్లా నాయకులు చీర రజిత–భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు మేడ ఆనందం జిల్లా నాయకులు దండ వేసి నిరాహార దీక్షలు ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అఖిలపక్షాల ఆధ్వర్యంలో ఈ రిలే నిరాహార దీక్షలను ఉధృతం చేస్తాం అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంటనే ప్రభుత్వ కలెక్టర్ స్పందించి బిజీ నిర్మాణం కొరకు సాంక్షన్ చేయించాలని వారు అన్నారు. ప్రజల పక్షన నిలబడి అండర్ పాస్ బ్రిడ్జిని సాంక్షన్ చేయించాలని అన్నారు. వీడికి మహిళా సంఘం అండగా ఉంటుంది అని అన్నారు ప్రజా సమస్యలు అండర్పాస్ బ్రిడ్జి నీ నిర్మించాలని వారు అన్నారు . అండర్పాస్ బ్రిడ్జి నిర్మించకపోతే కాలనీ ప్రజలకు గ్రామాల ప్రజలకు తీవ్రమైన నష్టం జరిగేటటువంటి ప్రమాదం ఉంది. ఇట్టి విషయం ఇప్పటికే ఉన్నత అధికారుల దృష్టికి రాజకీయ పార్టీల దృష్టికి తీసుకుపోవడం జరిగింది రేపు ఈక్కడ ఎండర్ పాస్ గురించి నిర్మాణం కోసం అన్ని పార్టీలను కలుపుకొని ఇక్కడ పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహిస్తాం ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రజల యొక్క విజ్ఞప్తి గుర్తించుకొని ప్రజల యొక్క బాధలను జిల్లా కలెక్టర్ స్పందించి ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని నిర్మాణం చేయాలి ఏదైనా అభివృద్ధి జరిగిందని ప్రజలకు ఉపయోగకరంగా ఉండాలి తప్ప ప్రజలకు నష్టం చేసే విధంగా అభివృద్ధి కాదు అని అన్నారు ఈ రిలే నిరాహార దీక్ష తోటి ప్రభుత్వాలు స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు కు రూపకల్పన చేస్తామని వారు హెచ్చరించారు.

దీక్షలు కూర్చున్నవారు

బూడిద భవాని పంగ సుజాత కుంటి అన్నపూర్ణ ఎండి ఆస్మాత్ ఎర్ర శాంతమ్మ ఎర్ర ఇందిరా మోతజమున శవాన్ యాకమ్మ కుర్రి సులోచన పెద్దపూడి నవమని తదితరులు పాల్గొన్నారు.

# 42% బిసి రిజర్వేషన్ అమలు చేసిన తరువాతనే కాంగ్రెస్ ఎన్నికల్లో నిలవాలి

– ఇచ్చిన హామీలు నెరవేర్చని ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి

– నమ్మించి వంచిస్తున్న రేవంత్ రెడ్డి కల్లబొల్లి మాటలు తప్ప చేసింది ఏమీ లేదు!

తొలి అడుగు, చిన్నకోడూర్, ఫిబ్రవరి 5 : మండల పరిధి నలభై రెండు శాతం బిసి రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పించి స్థానిక ఎన్నికల్లో నిలవాలని అదేవిదంగా కల్లబొల్లి మాటలు చెప్పి అధికారం చేపట్టిన.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాలమెల్ల తీస్తున్నాడు తప్పితే ప్రజలకు ఇచ్చిన హామీలను ఏమాత్రం నెరవేర్చడం లేదని బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ, మండల సమన్వయకర్త పాల సాయిరాం ,మాజీ ఎంపీపీ కూర మాణిక్య రెడ్డి ,మాజీ వైస్ ఎంపీపీ కీసరి పాపయ్యలు మండిపడ్డారు.

బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలోని ఊరూరా జెండా కార్యక్రమా లు .ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్ మాట్లాడుతూ కిష్టాపూర్ ,అల్లీపూర్ గ్రామాలలో జెండా పండుగ జరుపుకొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.

కెసిఆర్ నిర్వహించిన. సకలజనుల సర్వేలో 53 శాతం బీసీలు ఉన్నారని తేలగా నేడు రేవంత్ రెడ్డి సర్వేలో 42 శాతం చూపించడం ఇంతకంటే దౌర్భాగ్యమైన దగా పాలన మరోటి ఉంటుందా అని ఖచ్చితంగా నలభై రెండు శాతం బిసి రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పించినాకనే స్థానిక సంస్థలు దిగాలని డిమాండ్. చేస్తూ అదేవిధంగా సిద్దిపేట ఇల్లంతకుంట రహదారి పనులను ఆపింది కాంగ్రెస్ పార్టీ కాదని ప్రశ్నిస్తూ అదేవిధంగా కెసిఆర్ . పాలనలో తెలంగాణ రాష్ట్రం బాగుపడుతున్న సమయంలో తెలంగాణ ద్రోహి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి .తెలంగాణ ప్రజలను నమ్మ పలికి సాధ్యం కానటువంటి హామీలు ఎన్నో ఇచ్చి ఆ హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్నాడని మండిపడ్డారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ అని చెప్పి తూతూ మంత్రంగా కొంతమందికి మాత్రమే డబ్బులు వేసి ముగింపు చేసిన రేవంత్ రెడ్డి నాలుగు హామీలు జెండా వందనం ప్రవేశపెట్టి నీటి కూడా కార్యరూపం దాల్చకుండా మరుగునపడి ఉన్నాయని. అన్న విధంగా రైతులకు రైతు భరోసా ఏడ ఉందని ఇచ్చిన ఇండ్లు ఎక్కడ ప్రారంభించారని అధికారులు అడుగుతే సమాధానం లేదని మంత్రులు, ముఖ్యమంత్రి ఎమ్మెల్యేలు .యొక్క నివాసాలకే పరిమితమయ్యారు తప్పితే ప్రజల మధ్యకు రావడంలేదని ప్రజల బాగోగులు తెలుసుకోవడం లేదని ఇవ్వాళ వాళ్లు కనుక వస్తే ప్రజలు తరిమే పరిస్థితి ఉందని అందుకనే వాళ్లు ప్రజల ముందు ముఖం చాటేస్తున్నారని అన్నారు .ఇకనైనా రేవంత్ రెడ్డి బుద్ధి తెచ్చుకొని ప్రజలకు ఇచ్చిన త్వరగా నెరవేర్చాలని లేకుంటే ప్రజల పక్షాన బి ఆర్ ఎస్ పార్టీ నిలబడి పోరాటం చేస్తుంది.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్లు ముల్కల కనకరాజు బోడిగే సదానందం, జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, కాముని ఉమేష్ చంద్ర, కొండం రవీందర్ రెడ్డి, మెడికాయల వెంకటేశం, పొనమాల రాములు ఇట్టబోయిన శ్రీనివాస్, కాముని నగేష్, కాల్వ ఎల్లయ్య, శ్రీనివాస్, వైకుంఠం, మధుసూదన్ రెడ్డి, రాజేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలో పాల్గొన శ్రీనివాస్ యాదవ్:




తొలిఅడుగు, కల్వకుర్తి, ఫిబ్రవరి 5 : తలకొండపల్లి మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్ యాదవ్ ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కట్టు మల్ల మధు ,తుమ్మ నరసింహ అశ్వ బాలరాజ్ ,మొగిళ్ళ నరసింహ, కటికల మధు,జూలపల్లి యాదయ్య ,తుమ్మ నరసింహ, రాగాయపల్లి శీను, బ్యాగరీ యాదయ్య ,బ్యాగరి శీను సంఘీ చెన్నయ్య,, వడ్డేమోని నరసింహ, డ్రైవర్ శీను తదితరులు పాల్గొన్నారు.

# బంగారం ధర ఆల్ టైమ్ రికార్డు..

తొలిఅడుగు, : బంగారం ధరలు భారీగా పెరుగుతున్న నేపథ్యంలో పసిడి ఆభరణాలు కొనుగోలు చేసే వారికి చుక్కలు కనిపిస్తున్నాయి. రోజురోజుకూ పెరుగుతున్న బంగారం ధర, నగలు కొనుగోలు చేసే వారికి ఆందోళన కలిగిస్తున్నాయి. బంగారం ధరలు గత వారం రోజులుగా భారీగా పెరుగుతున్నాయి. ప్రస్తుతం బంగారం ధర ఆల్ టైం గరిష్ట స్థాయిని తాకింది. దేశంలో బంగారం ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయి. కొండెక్కుతున్న ధరలతో ఊహకు అందనంత వేగంగా సరికొత్త రికార్డులకు చేరుకుంది. అంతర్జాతీయంగా చోటుచేసుకుంటున్న పరిణామాలతోపాటు.. పెళ్లిళ్ల సీజన్ మొదలు కావడంతో బంగారం ధర శర వేగంతో దూసుకుపోతోంది.

# సంపాదకీయం

దురాచారాన్ని అంతం చేద్దాం !

నేటి ఆధునిక డిజిటల్ ప్రపంచంలో కూడా అనేక మూఢనమ్మకాలు, దురాచారాలు సమాజంలో కొనసాగుతూనే ఉన్నాయి. మాయలు, మంత్రాలు, తాయత్తులు నేటికీ మనలో భాగమై ఉన్నాయి. అదే విధంగా ప్రపంచంలోని కొన్ని దేశాల్లో నేటికీ బాలికలు, స్త్రీల జననేంద్రియాలను వైద్య విధానాలకు విరుద్ధంగా, బలవంతంగా, అనారోగ్యకర పద్దతుల్లో పాక్షికంగా లేదా పూర్తిగా తొలగించడం లేదా గాయపరచడం అనే దురాచారం అమరులు కావడం సోచనీయంగా ఉన్నది. దీనినే శాస్త్రీయ భాషలో "బాలికల, స్త్రీల జననేంద్రియ వికృతీకరణ లేదా ఫీమేల్ జెనిటల్ మ్యటిలేషన్" అని పిలుస్తాం. ఇది ఒకలాంటి స్త్రీల జననేంద్రియాలకు చేసే సున్తీగా భావించాలి. ఇలాంటి ప్రమాదకర, అనారోగ్యకర, నిష్ప్రయోజన, నష్టదాయక అనాచారాన్ని కట్టడి చేయడానికి 2012లో ఐరాస జనరల్ అసెంబ్లీ తీర్మానం ప్రకారం ప్రతి ఏట 06 ఫిబ్రవరిన ప్రపంచ దేశాలు "అంతర్జాతీయ బాలికల, స్త్రీల జననేంద్రియ వికృతీకరణ వ్యతిరేక దినం (ఇంటర్నేషనల్ జే ఆఫ్ జీరో టాసరెన్స్ ఫర్ ఫీమేల్ జెనిటల్ మ్యుటిలేషన్)" పాటించుట ఆనవాయితీగా మారింది. అంతర్జాతీయ బాలికల, స్త్రీల జననేంద్రియ వికృతీకరణ వ్యతిరేక దినం – 2025 ఇతివృత్తంగా "చర్యల వేగాన్ని పెంచుదాం : బాలికల, స్త్రీల జననేంద్రియ వికృతీకరణ దురాచార అంతానికి బలమైన సమైక్య ఉద్యమాలు" అనే అంశాన్ని తీసుకున్నారు. ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు చేకూర్చకుండా కేవలం హానిని మాత్రమే కలిగిస్తున్న 'బాలికల, స్త్రీల జననేంద్రియ వికృతీకరణ' దురాచారం వల్ల తీవ్రమైన శారీరక నొప్పులు, రక్తస్రావం, శరీర కణజాలాల విధ్వంసం, ఇతర అవయవాల విధులకు నష్టం, ఇన్‌ఫెక్షన్లు పెరగడం, దీర్ఘకాల అనారోగ్యం, సంతానలేమి, శిశుజనన సమస్యలు, మానసిక ఒత్తిడి పెరగడం, శస్త్రచికిత్సలు పెరగడం, మూత్రం చూసినపుడు తీవ్రమైన మంట కలగడం లాంటి అనర్థాలు జరుగుతాయని తెలిస్తే ఆశ్చర్యకరంగా, అనాగరికంగా తోస్తున్నది. బాలికల, స్త్రీల జననేంద్రియ వికృతీకరణ దురాచార పద్దతిలో బాలికల లేదా స్త్రీల క్లిటారిస్‌ను పాక్షికంగా లేదా పూర్తిగా తొలగించడం, లాబియా మైనరా లేదా మేజరాలను తొలగించడం లేదా గాయపరచడం, వజీనల్ ద్వారాన్ని తగ్గించడాన్ని అశాస్త్రీయంగా, అనారోగ్యకరంగా, ఆక్షేపణీయంగా చేయడం కొనసాగుతున్నది. ఇలాంటి హానికరమైన విధానంలో ప్రిక్కింగ్, పీర్సింగ్, ఇన్‌సైజింగ్, స్క్రాపింగ్, లేదా కాలరైజింగ్ పద్ధతులను వాడుతూ జననేంద్రియాలను గాయపరచడం, పాక్షికంగా లేదా పూర్తిగా తొలగించడం జరుగుతున్నది. బలవంతంగా అమలు చేస్తున్న హానికారక బాలికల, స్త్రీల జననేంద్రియ వికృతీకరణ దురాచారంతో ప్రతి ఏట 4.4 మిలియన్ల బాలికలు లేదా స్త్రీలు (రోజుకు 12,000 మంది) బాధపడుతూ ఉన్నారు. ఇప్పటికే 200 మిలియన్ల కన్న అధికంగా బాలికలు, మహిళలు బాలికల, స్త్రీల జననేంద్రియ వికృతీకరణ దురాచార బారిన పడ్డారని అధ్యయనాలు తెలుపుతున్నాయి. దాదాపు 30 ఆఫ్రికన్ దేశాలు (ఏడాదికి 3 మిలియన్లు), మిడిల్ ఈస్ట్ దేశాలతో పాటు దాదాపు విశ్వవ్యాప్తంగా ఈ దురాచారం కొనసాగుతున్నది. గత దశాబ్ద కాలంగా బాలికల, స్త్రీల జననేంద్రియ వికృతీకరణ దురాచారం క్రమంగా తగ్గుతున్నట్లు కూడా గమనించడం కొంత ఊరటను ఇస్తున్నది. దీని వల్ల బాలికల/మహిళల మానవ హక్కుల ఉల్లంఘన, అసమానతలు పెరగడం, విద్యకు దూరం కావడం, ఆర్థిక నష్టాలు, అనారోగ్యాలు కలుగుతున్నాయి. ఈ సామాజిక, లింగ ఆధార దురాచారాన్ని కట్టడి చేయడానికి అందరం సమైక్యమై, గళాలను విప్పుతూ, చర్యల వైపు అడుగులు వేస్తూ, సంపూర్ణ అవగాహన కల్పించడమే ఉత్తమ మార్గమని తెలుసుకోవాలి. ఆడ శిశువు నుంచి 15 ఏండ్ల బాలికలకు, కొన్ని సందర్భాల్లో మహిళలు కూడా జననేంద్రియ వికృతీకరణ ఆచారం వలయంలో చిక్కుతూ తీవ్రమైన బాధలను నిశ్శబ్దంగా అనుభవిస్తున్నారు. పెళ్లి కాని యువతులు, బాలికలు, మహిళలు జననేంద్రియ వికృతీకరణ దురాచారం విష వలలో చిక్కి తల్లడిల్లుతున్నారు. సామాజిక, సంస్కృతి, మత విశ్వాసాల చెరలో చిక్కిన బాలికలు, మహిళలు ఈ దురాచారం బారిన పడుతున్నారు. కొన్ని మతాల్లో పెళ్లికి ముందు వధువు జననేంద్రియ వికృతీకరణ తప్పనిసరి అని తెలిస్తే బాధ కలుగుతుంది. యువతులు లేదా మహిళల్లో లైంగిక కోరికలను నియంత్రణలో ఉంచడానికి కూడా ఈ దురాచారం కొనసాగుతున్నట్లు పేర్కొనబడింది. బాలికల, స్త్రీల జననేంద్రియ వికృతీకరణ దురాచారాన్ని ఏ మత గ్రంథాలు ప్రస్తావించనప్పటికీ దానిని ఆధునిక యుగంలో కూడా కొనసాగించడం విచారకరం. మౌళిక మానవ హక్కుల హననం జరుగుతున్న వేళ కూడా బాలికల, స్త్రీల జననేంద్రియ వికృతీకరణ దురాచారంతో వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడం, అతివను చులకనగా చూడడం, హింసించడం కొనసాగుతున్నది. ఈ దురాచారానికి చరమ గీతం పాడడానికి ప్రభుత్వాలు, పౌర సమాజం, స్వచ్ఛంధ సంస్థలు కలిసి అవగాహన కలిగించడానికి చొరవ చూపుతూ బాలికల, స్త్రీల జననేంద్రియ వికృతీకరణ దురాచార అంతానికి ప్రతినబూనాలి.


# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పలాభిషేకం:

**– ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పోతుగంటి అశోక్**




తొలిఅడుగు, కల్వకుర్తి, ఫిబ్రవరి 5 : కడ్తాల్ మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కడ్తాల్ మండల అధ్యక్షులు పోతుగంటి అశోక్ ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ బిల్లు శాసనమండలిలో మరియు శాసనసభలో ఆమోదం పొందిన తరుణంలో దళిత నాయకులతో కాంగ్రెస్ పార్టీ పెద్దలతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పాలభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కడ్తాల్ మండల అధ్యక్షులు పోతుగంటి అశోక్ ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి ఎస్సీ సెల్ బ్లాక్ కంబాల రామకృష్ణ సేవాదళ్ కడ్తాల్ మండల అధ్యక్షులు గురిగళ్ళ లక్ష్మయ్య అన్మాస్పల్లి మాజీ సర్పంచ్ శంకర్ మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గూడెపు సిలారి గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు హనుమాన్ నాయక్ చెల్లంపల్లి మాజీ ఎంపిటిసి గుర్కా పర్వతాలు యాదవ్ జాంగిర్ అలీ మాజీ వార్డ్ నెంబర్ మంకీ శీను కాలే వెంకటేష్ సిద్ధిగారి దాసు బందరి నరసింహ తుప్పరి మహేష్ సిద్ధిగారి శీను బందరి పెయింటర్ రమేష్ శ్రీకాంత్ మొత్య నాయక్ గుర్కా శివ రాజ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# టాటా మోటార్స్‌లో శాంతను నాయుడుకు కీలక బాధ్యతలు



తొలిఅడుగు, : వేగంగా వెళ్లే కార్ల నుండి వీధి కుక్కలను రక్షించడానికి ఆటోమొబైల్ డిజైన్ ఇంజనీర్ శంతను నాయుడు 2014లో ఒక వ్యవస్థను అభివృద్ధి చేశాడు. రతన్ టాటా కూడా జంతువులను ప్రేమిస్తాడు కాబట్టి, అతను టాటా ప్రధాన కార్యాలయం బాంబే హౌస్‌లో వీధి కుక్కల కోసం ఒక ఆశ్రయాన్ని నిర్మించాడు. రతన్ టాటాకు సహాయకుడిగా పనిచేసిన శంతను నాయుడు ఆయనకు చాలా సన్నిహితుడిగా భావిస్తారు. అతను తన చిన్ననాటి స్నేహితుడు అని చెబుతారు. శంతను నాయుడు, రతన్ టాటా కలిసి ఉన్న ఫోటోలు తరచుగా బయటకు వస్తాయి. టాటాకు అతనిపై చాలా నమ్మకం ఉంది. ఇప్పుడు శాంతనుకు టాటా మోటార్స్‌లో పెద్ద బాధ్యత అప్పగించింది. ఆయన కంపెనీలో జనరల్ మేనేజర్‌గా నియమితులయ్యారు. ఆయన స్వయంగా తన సోషల్ మీడియా హ్యాండిల్ లింక్డ్‌ఇన్‌లోని పోస్ట్ ద్వారా ఈ సమాచారాన్ని అందించారు. కానీ ఈ పదవికి శంతనుకి చివరికి ఎంత జీతం వస్తుందో మీకు తెలుసా? టాటా మోటార్స్ జనరల్ మేనేజర్, స్ట్రాటజిక్ ఇనిషియేటివ్స్ హెడ్‌గా శంతను నాయుడు నియమితులయ్యారు. యాంబిషన్ బాక్స్ వెబ్‌సైట్ ప్రకారం.. టాటా మోటార్స్‌లో జనరల్ మేనేజర్ కావడం వల్ల వార్షిక జీతం రూ. 23.3 లక్షల నుండి రూ. 95 లక్షల వరకు ఉంటుంది. అటువంటి పరిస్థితిలో శంతను కూడా ఇంత జీతం పొందే అవకాశం ఉంది. ఇది వ్యక్తి అనుభవం, అర్హతపై కూడా ఆధారపడి ఉంటుంది. జీతం వివిధ విభాగాలను బట్టి మారవచ్చు. వేగంగా వెళ్లే కార్ల నుండి వీధి కుక్కలను రక్షించడానికి ఆటోమొబైల్ డిజైన్ ఇంజనీర్ శంతను నాయుడు 2014లో ఒక వ్యవస్థను అభివృద్ధి చేశాడు. రతన్ టాటా కూడా జంతువులను ప్రేమిస్తాడు కాబట్టి, అతను టాటా ప్రధాన కార్యాలయం బాంబే హౌస్‌లో వీధి కుక్కల కోసం ఒక ఆశ్రయాన్ని నిర్మించాడు. నాయుడు పనికి ముగ్ధుడైన రతన్ టాటా స్వయంగా ఆయనను సంప్రదించి ఆయన ప్రాజెక్టులో పెట్టుబడి పెట్టారు. క్రమంగా వారి స్నేహం పెరిగింది. 2018 సంవత్సరంలో అతను రతన్ టాటాకు సహాయకుడిగా పనిచేయడం ప్రారంభించాడు. రతన్ టాటా గత ఏడాది అక్టోబర్ 9న మరణించారు. దీని కారణంగా శంతను చాలా భావోద్వేగానికి గురయ్యాడు. ఆయన సోషల్ మీడియాలో ఒక భావోద్వేగ పోస్ట్ పోస్ట్ చేశారు.

# భారీ లాభాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు..



తొలిఅడుగు, ఇండియన్ స్టాక్ మార్కెట్లు భారీ లాభాల్లో ముగిశాయి. సెన్సెక్స్ ఓ దశలో 1450 పాయింట్ల మేర లాభపడగా.. నిఫ్టీ 23,750 మార్కును అందుకుంది. సెన్సెక్స్ ఇంట్రాడేలో దాదాపు 1450 పాయింట్లు లాభపడి 78,658.59 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 1397.07 పాయింట్ల లాభంతో 78,583.81 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 378.20 పాయింట్ల లాభంతో 23,739.25 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 87.07గా కొనసాగుతోంది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.5.5 లక్షల కోట్లు పెరిగి రూ.425 లక్షల కోట్లకు చేరింది. అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ టారిఫ్ వార్ కు కాస్త బ్రేక్ ఇవ్వడంతో మార్కెట్లో ఫుల్ జోష్ వచ్చింది. కెనడా, మెక్సికో దేశాలపై 25 శాతం, చైనాపై 10 శాతం సుంకాలను విధిస్తున్నట్లు ఇటీవల ట్రంప్ ప్రకటించడంతో ట్రేడ్ వార్ మొదలైందనే భయాలతో ప్రపంచ మార్కెట్లు కుప్పకూలాయి. ఆసియా మార్కెట్లతో పాటు ఇండియన్ మార్కెట్లు కూడా దారుణంగా పడిపోయాయి. అయితే తాజాగా ట్రేడ్ వార్ ను 30 రోజుల పాటు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించడంతో ప్రపంచ వాణిజ్యంలో తాత్కాలిక ఉపశమనం కలిగినట్లైంది. దీంతో మార్కెట్లు లాభాల బాటపట్టాయి.

# ఆఫీసుకు తప్పక రావాల్సిందే..




తొలిఅడుగు, కరోనా సమయంలో మొదలైన ఇంటి నుంచి పని విధానం, ఆ తర్వాత హైబ్రిడ్ పద్దతికి కార్పొరేట్ కంపెనీలు వరుసగా ఫుల్‌స్టాప్ పెడుతున్నాయి. తాజాగా వర్క్ ఫ్రమ్ హోమ్, హైబ్రిడ్ వర్క్ సదుపాయాన్ని ఎత్తివేస్తున్నట్లు టెక్ కంపెనీ డెల్ స్పష్టం చేసింది. ఈ విధానానికి శాశ్వతంగా స్వస్తి పలుకుతున్నట్లు వెల్లడించింది. మార్చి 3వ తేదీ నుంచి ఈ నిబంధన అమలులోకి వస్తుందని డెల్ సిఇఒ మైఖెల్ డెల్ తెలిపారు. ఉద్యోగులు వారానికి ఐదు రోజులు ఆఫీసుకు రావాల్సిందేనని పేర్కొన్నారు.. డెల్ కార్యాలయాలకు సమీపంలో గంట ప్రయాణ సమయం ఉన్న ఉద్యోగులకు ఈ కొత్త ఆదేశాలు వర్తిస్తాయన్నారు.. మరింత దూరంలో నివసించే ఉద్యోగులు రిమోట్‌గా పనిచేసేందుకు సీనియర్ లీడర్ల నుంచి అనుమతులు పొందాల్సి ఉంటుందన్నారు.

# రాత్రి నిద్రకు ముందు ఇలా చేశారంటే..



**తొలిఅడుగు, ఆరోగ్యం :** రాత్రి పూట త్వరగా పడుకుని, ఉదయం త్వరగా నిద్రలేవడం చాలా మందికి సాధ్యం కాదు. పనుల ఒత్తిడి ఒక కారణం అయితే నేటి జీవనశైలి మరో కారణం. దీంతో ఉదయాన్నే నిద్ర లేవడం చాలా మందికి తలకు మించిన భారంగా అనిపిస్తుంది. అలారం మోగుతున్నప్పటికీ ఏదో ఒక నెపంతో మళ్ళీ ముసుగుతన్ని నిద్రపోవాలని మనసు కోరుకుంటుంది. ఉదయం పూట చక్కగా మేల్కొలిపే చిట్కాలు నిపుణులు సూచిస్తున్నారు. రాత్రి త్వరగా పడుకుని, ఉదయం త్వరగా నిద్రలేవడం చాలా మంచి అలవాటు. కానీ చలి, నిద్రమత్తు వల్ల కొందరు మంచం దిగడానికి ఇష్టపడరు. అలారం మోగుతున్నప్పటికీ ఏదో ఒక నెపంతో మళ్ళీ నిద్రపోవాలని మనసు కోరుకుంటుంది. అందుకే కొంతమంది సాయంత్రం త్వరగా పడుకుంటారు. ఈ అలవాటు వల్ల ఉదయాన్నే మేల్కొనడానికి సహాయపడుతుంది. కానీ ఇది అందరికీ సాధ్యం కాదు. అలాంటి పరిస్థితుల్లో, రాత్రిపూట కొన్ని అలవాట్లను మార్చుకోవడం వల్ల ఉదయాన్నే నిద్రలేవడానికి సహాయపడతాయి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం. రాత్రిపూట నిద్రకు ముందు మనసును ప్రశాంతంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఇది నిద్రను ప్రేరేపిస్తుంది. అందుకే చమోమిలే టీ తాగవచ్చు. ఇది మీ మనసును ప్రశాంతపరచడమే కాకుండా బాగా నిద్రపోవడానికి కూడా సహాయపడుతుంది. కానీ దీన్ని ఉదయం మాత్రమే తాగాలి. దీనితో పాటు, కాశ్మీరీ కహ్వా, జీరా, అజ్వైన్, రోజ్ టీతను కూడా తాగవచ్చు. ఈ చిన్న అలవాటు మీ నిద్ర దినచర్యను మారుస్తుంది. పడుకునే ముందు ఏదైనా పుస్తకం చదవడం అలవాటు చేసుకోండి. ఈ టెక్నిక్ మీకు ఖచ్చితంగా సహాయపడుతుంది. %చీ×ం% అధ్యయనం ప్రకారం, పడుకునే ముందు బెడ్ మీద కూర్చుని పుస్తకం చదివే అలవాటు నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది. అలాని ఫోన్‌లో కథలు, నవలలు చదవకూడదు. బదులుగా, పుస్తకం పట్టుకుని చదవడం అలవాటు చేసుకోవాలి. మనం సాధారణంగా గాఢ నిద్రలో ఉన్నప్పుడు అలారం ఆపివేసి నిద్రపోతాం. తరువాత, మేల్కొన్నప్పుడు దాని గురించి చింతిస్తాం. మీకూ ఈ అలవాటు ఉంటే, పడుకునేటప్పుడు అలారం అందకుండా బెడ్‌కు కొన్ని అడుగుల దూరంలో దీనిని ఉంచండి. దీంతో అలారం మోగిన వెంటనే దానిని ఆఫ్ చేయకుండా ఉంటారు. ఎందుకంటే దాన్ని ఆపివేయడానికి మీరు లేవాలి. కొంత దూరం నడవాలి. ఇలా చేయడం వల్ల గాఢ నిద్ర మత్తు వదిలిపోయి, మేల్కొనడానికి సహాయపడుతుంది. నిద్రవేళకు ఆరు గంటల ముందు కెఫిన్ తీసుకోవడం వల్ల నిద్రకు అంతరాయం కలుగుతుంది. అదేవిధంగా, పడుకునే ముందు మద్యం సేవించడం కూడా మంచిదికాదు. ఉదయం మగతను తగ్గించడానికి ఈ రెండు అలవాట్లు మానుకోవాలి. మధ్యాహ్నం వేళలో కెఫిన్ తీసుకోవడం పరిమితం చేయాలి. ఇది నిద్ర నాణ్యత మెరుగుపరుస్తుందని నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ అధ్యయనంలో తేలింది. ఇది సోమరితనాన్ని కూడా తగ్గించగలదు. అలాగే రాత్రి పడుకునే ముందు మొబైల్ వాడకాన్ని తగ్గించాలి.

# ఈ పువ్వు మీ అదృష్టాన్ని మార్చగలదు..!



**తొలిఅడుగు, ఆరోగ్యం :** హిందూ మతంలో పవిత్రమైనవి, పూజనీయమైనవిగా భావించే అనేక చెట్లు, మొక్కలు ఉన్నాయి. అలాంటి వాటిలో తులసి, అరటి, కలబంద మొదలైనవి అనేకం ఉన్నాయి. అయితే, కలబందలో కూడా ఒక పువ్వు ఉంటుందని చాలా తక్కువ మందికి తెలుసు. జ్యోతిశాస్త్రంలో కలబంద మొక్క, దాని పువ్వు చాలా ప్రాముఖ్యత కలిగి ఉన్నాయి. కలబంద పూలు పూస్తే అది దేనికి సంకేతమో తప్పక తెలుసుకోవాలి. కలబంద పువ్వులు అనుకూలమైన వాతావరణ పరిస్థితులలో మాత్రమే వికసిస్తాయి. మీ ఇంట్లో కలబంద పువ్వు వికసించాలనుకుంటే సూర్యరశ్మి సమృద్ధిగా లభించే ప్రదేశంలో దీనిని పెంచండి. ఈ మొక్కలు, పువ్వులకు సూర్యరశ్మిని అధికంగా అవసరం. కాబట్టి, నీడ ఉన్న ప్రదేశాలో పెట్టకూడదు. కలబంద మొక్కలను ఇంటి లోపల కూడా పెంచవచ్చు. కానీ, అవి ఇంటి లోపల పెరిగే పూలు వికసించే అవకాశం లేదు. జ్యోతిశాస్త్రం ప్రకారం..కలబంద మొక్కతో పాటు దాని పువ్వులు కూడా అనేక లక్షణాలను కలిగి ఉన్నాయి. ఆరోగ్య ప్రయోజనాలతో పాటు ఆధ్యాత్మిక ప్రయోజనాలు కూడా సూచిస్తున్నారు. ఈ పువ్వులు ఆధ్యాత్మిక కోణంలో చాలా ముఖ్యమైనవి. కలబంద మొక్క నారింజ లేదా ఎరుపు పువ్వులతో వికసిస్తే అది శుభ సంకేతంగా పరిగణిస్తారు. కలబంద మొక్కలు అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్నాయి. అవి చర్మానికి, జుట్టుకు మేలు చేస్తాయి. కలబంద జెల్‌లో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. మధుమేహం, జీర్ణ సంబంధిత సమస్యలతో సహా అనేక వ్యాధుల చికిత్సకు ఔషధంగా ఉపయోగిస్తారు. కలబంద పువ్వులను మూలికా కషాయాలను తయారు చేయడానికి ఉపయోగిస్తారు. కలబంద పువ్వు సంపదను ఆకర్షించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.. దీనివల్ల కుటుంబంలో ఆనందం, శ్రేయస్సు ఉంటాయి. కుటుంబ సభ్యులలో ప్రేమ నిండివుంటుంది. కలబంద పువ్వు ఎవరి ఇంట్లో పెరుగుతుందో ఆ ఇంట్లోని వారి ఆర్థిక సమస్యలు పరిష్కారమవుతాయి. ఎందుకంటే ఈ పువ్వు సంపదను ఆకర్షించే బలమైన సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. ప్రతి కలబంద మొక్క పూలు పూయదు. కలబంద మొక్కలను బాగా సంరక్షించినప్పుడు మాత్రమే పుష్పిస్తాయి. ఆర్థిక లాభాల కోసం కలబంద పువ్వులను ఎర్రటి వస్త్రంలో చుట్టి మీ పూజా మందిరం లేదంటే, మీరు డబ్బు దాచుకునే చోట ఉంచండి. దీని వలన మీ ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

# ప్రెజర్ కుక్కర్ వాటర్ లీక్ అవుతోందా..?



**తొలిఅడుగు, ఆరోగ్యం :** కుక్కర్‌లో ప్రెజర్ సరిగ్గా పెరగకపోతే, కుక్కర్ లోపలి నుండి నీరంతా బయటకు వస్తుంది. అప్పుడు ఒక్క విజిల్ కూడా రాదు. లోపల ఆహారం కూడా ఏమాత్రం ఉడకదు. కానీ, వదులుగా ఉన్న కుక్కర్ రబ్బరును కేవలం రెండు నిమిషాల్లో మళ్ళీ బిగించవచ్చు. దీని కోసం మీరు ఈ సులభమైన చిట్కా పాటిస్తే సరిపోతుంది. మీరు ఉపాయాన్ని పాటిస్తే మీ సమస్య సులభంగా పరిష్కరించబడుతుంది. నేటి ప్రపంచంలో ప్రెషర్ కుక్కర్ ఉపయోగించని ఇల్లు చాలా అరుదు. నేటి కాలంలో ప్రజల బిజీ షెడ్యూల్ కారణంగా వంట త్వరగా పూర్తి కావాలంటే కుక్కర్ వాడాల్సిందే. కానీ, ఈ కుక్కర్ కోసం ఉపయోగించే రబ్బరు లేదా గాస్కెట్ వదులుగా ఉంటే దాని వల్ల కలిగే సమస్య చాలా పెద్దదే అవుతుంది. కుక్కర్‌లో ప్రెజర్ సరిగ్గా పెరగకపోతే, కుక్కర్ లోపలి నుండి నీరంతా బయటకు వస్తుంది. అప్పుడు ఒక్క విజిల్ కూడా రాదు. లోపల ఆహారం కూడా ఏమాత్రం ఉడకదు. కానీ, వదులుగా ఉన్న కుక్కర్ రబ్బరును కేవలం రెండు నిమిషాల్లో మళ్ళీ బిగించవచ్చు. దీని కోసం మీరు ఈ సులభమైన టిక్కా పాటిస్తే సరిపోతుంది.వదులుగా ఉన్న కుక్కర్ రబ్బరును గోరువెచ్చని నీటిలో 2 నుండి 3 నిమిషాలు ఉంచాలి. మీరు ఇలా చేస్తే రబ్బరు దాని అసలు పరిమాణానికి తిరిగి వస్తుంది. తరువాత ఈ రబ్బరు మీద కొంచెం పొడి పిండి చల్లుకోండి. ఇలా చేసిన తర్వాత రబ్బరు కుక్కర్ మూతలోకి సరిగ్గా సరిపోతుంది. అది మళ్ళీ ఈల వేయడం ప్రారంభిస్తుంది. మరో పద్ధతి ఏమిటంటే కుక్కర్ గాస్కెట్‌ను 10 నిమిషాలు ఫ్రిజ్‌లో ఉంచడం. మీరు ఇలా చేసినప్పుడు కూడా వదులుగా ఉన్న రబ్బరు దాని అసలు పరిమాణానికి తిరిగి వస్తుంది. వదులుగా ఉన్న కుక్కర్ రబ్బరును వెంటనే పారవేసే ముందు మీరు ఈ ఉపాయాన్ని ఉపయోగిస్తే, మీ సమస్య సులభంగా పరిష్కరించబడుతుంది.

# రోజూ పరగడుపున దాల్చిన చెక్క నీళ్లు తాగితే..!

**తొలిఅడుగు, ఆరోగ్యం :** ప్రతి వంటింట్లో అందరికీ అందుబాటులో ఉండే దాల్చిన చెక్కతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని మీకు తెలుసా..? ఇది ఆహారం రుచిని పెంచడమే కాదు.. ఆరోగ్యపరంగా అద్భుతమైన ప్రయోజనాలు కలిగిస్తుంది. అయితే దాల్చిన చెక్క పొడి రూపంలోనే కాదు.. నీళ్లలో మరిగించి తాగడం వల్ల కూడా అంతే అద్భుతమైన ఆరోగ్యప్రయోజనాలు పొందవచ్చు అంటున్నారు నిపుణులు. అందుకే ఆయుర్వేద ఔషదాల్లో తప్పనిసరిగా వాడుతుంటారు. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. దీనికోసం పోషకమైన వాటిని ఆహారంలో చేర్చుకోవాలి. ఇందులో దాల్చిన చెక్క కూడా ఒకటి. దాల్చిన చెక్కలో తగినంత మొత్తంలో కాల్షియం, ఫైబర్, యాంటీవైరల్, యాంటీఆక్సిడెంట్, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. దాల్చిన చెక్క నీరు తాగడం వల్ల శరీరానికి అనేక ప్రయోజనాలు ఉన్నాయి. దాల్చిన చెక్కలో ఫైబర్ ఉంటుంది. ఉదయం దాని నీరు తాగడం వల్ల జీర్ణవ్యవస్థ బలపడుతుంది. దీనితో పాటు, కడుపులో గ్యాస్, ఆమ్లత్వం, మలబద్ధకం వంటి సమస్యలు తొలగిపోతాయి. ఇది మీ శరీరం రోజంతా ఎక్కువ కేలరీలను బర్న్ చేయడానికి సహాయపడుతుంది. వేగవంతమైన జీవక్రియ ద్వారా బరువు తగ్గాలనుకునేవారికి దాల్చిన చెక్క ప్రయోజనకరంగా ఉంటుంది. దాల్చిన చెక్క నీటిలో యాంటీఆక్సిడెంట్, యాంటీవైరల్, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉన్నాయి, ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో సహాయపడతాయి. అంటు వ్యాధులు, వ్యాధుల నుండి మీ శరీరాన్ని కాపాడుతుంది. దాల్చిన చెక్క నీటిని క్రమం తప్పకుండా తాగడం వల్ల జలుబు, ఫ్లూ వంటి వ్యాధులు రాకుండా నియంత్రించవచ్చు. దీన్ని తాగడం వల్ల శరీరంలో ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఉండదు. దాల్చిన చెక్క నీరు మధుమేహ రోగులకు దివ్యౌషధం. దీన్ని తాగడం వల్ల రక్తంలో చక్కెర నియంత్రణలోకి వస్తుంది. ఇది ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచడంలో కూడా సహాయపడుతుంది. ఉదయం దాల్చిన చెక్క నీరు తాగడం వల్ల శరీరానికి రోజంతా శక్తి లభిస్తుంది. దీన్ని తాగడం వల్ల అలసట, బలహీనత తగ్గుతాయి. ఇది కాకుండా, ఇది కీళ్ల నొప్పుల నుండి కూడా ఉపశమనం ఇస్తుంది. దాల్చిన చెక్క నీరు తాగడం వల్ల జీవక్రియ వేగవంతం అవుతుంది. ఇది కేలరీలు బర్న్ అవ్వడానికి, బరువు తగ్గడానికి దారితీస్తుంది. అంతేకాదు, దాల్చిన చెక్క మెదడు పనితీరును మెరుగుపరుస్తుందని పరిశోధకులు చెబుతున్నారు. ఇది అభిజ్ఞా పనితీరు, జ్ఞాపకశక్తి, శ్రద్ధను మెరుగుపరుస్తుంది. అల్జీమర్స్ వ్యాధి వంటి వ్యాధుల ప్రమాదాన్ని దరి చేరకుండా చేస్తుంది.



# సీనియర్ నటి పుష్పలత కన్నుమూత..



తొలిఅడుగు, సినిమా : టాలీవుడ్ సీనియర్ నటి పుష్పలత (87) చెన్నైలో కన్నుమూశారు. టీ.నగర్ లోని తిరుమల పిళ్లై రోడ్డులో నివాసం ఉంటున్న ఆమె వృద్ధాప్యం కారణంగా మంగళవారం సాయంత్రం తుదిశ్వాస విడిచినట్లు కుటుంబసభ్యులు వెల్లడించారు. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషలలో దాదాపు 100కు పైగా చిత్రాల్లో నటించారు పుష్పలత. తెలుగు చలనచిత్ర పరిశ్రమలో విషాదం చోటు చేసుకుంది. సీనియర్ నటుడు ఏవీఎం రాజన్ సతీమణి.. ఒకప్పటి నటి పుష్పలత కన్నుమూశారు. ప్రస్తుతం ఆమె వయసు 87 సంవత్సరాలు. చెన్నైలోని టీ.నగర్, తిరుమల పిళ్లై రోడ్డులోని నివాసంలో ఉంటున్న ఆమె వృద్ధాప్యం కారణంగా శ్వాసపీల్చడంలో సమస్యలు తలెత్తడంతో నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు కుటుంబసభ్యులు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం ఆమె తుదిశ్వాస విడిచినట్లు కుటుంబసభ్యులు వెల్లడించారు. 1958లో విడుదలైన సెంగోట్టై సింగం అనే సినిమా ద్వారా వెండితెరకు పరిచయమయ్యారు పుష్పలత. ఆ తర్వాత 1961లో కొంగునాట్టు తంగం అనే సినిమాలో కథానాయికగా కనిపించారు. నానుమ్ ఒరు పెణ్ అనే సినిమాలో నటుడు ఏవీఎం రాజన్ కు జోడిగా నటించారు. అదే సమయంలో వీరిద్దరు స్నేహితులుగా మారారు. ఆ తర్వాత ఆయననే ప్రేమించి పెళ్లి చేసుకున్నారు పుష్పలత. వీరికి ఇద్దరు సంతానం. తెలుగులో అనేక చిత్రాల్లో నటించారు పుష్పలత. పెద్దకొడుకు, మేము మనుషులమే, అన్నదమ్ముల అనుబంధం, యుగపురుషుడు, రాజపుత్ర రహస్యం, శ్రీరామ పట్టాభిషేకం, కొండవీటి సింహం వంటి చిత్రాల్లో నటించారు. ఏవీఎం సంస్థ నిర్మించిన రాము సినిమాలో ఎన్టీఆర్ సరసన నటించారు పుష్పలత. తెలుగులోనే కాకుండా తమిళం, కన్నడ, హిందీ భాషలలోనూ నటించారు పుష్పలత.

# వణుకుపుట్టించే హారర్ వెబ్ సిరీస్..

తొలిఅడుగు, సినిమా సాధారణంగా హారర్ సినిమాలు ఆద్యంతం వణుకుపుట్టిస్తాయి. అయినప్పటికీ మిస్టరీ సస్పెన్స్ థ్రిల్లర్ మూవీస్ చూసేందుకు జనాలు ఆసక్తి చూపిస్తుంటారు. ఒకప్పుడు హాలీవుడ్ హారర్ సినిమాలకు విపరీతమైన క్రేజ్ ఉండేది. కానీ ఇప్పుడు తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషలలోనూ హారర్ జానర్ సినిమాలను రూపొందిస్తున్నారు. ఒక గ్రామంలో ఒకే తరహా హత్యలు జరగడం.. వాటి వెనుక అదృశ్య శక్తి ఉందని ఆ గ్రామస్తులు నమ్మడం.. చివరకు వరుస హత్యల వెనక ఓ వ్యక్తి ఉంటాడు. ఇలాంటి కథలు ఇప్పటికే ఇండస్ట్రీలో చాలా వచ్చాయి. కానీ ప్రతి సినిమా, వెబ్ సిరీస్ విభిన్నమైన కంటెంట్.. ఊహించని ట్విస్టులతో ఆద్యంతం ఆసక్తి కలిగిస్తుంటుంది. మరికొన్ని సినిమాలు వణుకుపుట్టించే సీన్స్ తో భయపెడుతుంటాయి. అలాంటివాటిలో ఈ సినిమా ఒకటి. తమిళంలో ఈ చిత్రాన్ని ఎక్కువ మంది చూశారట. ఇంతకీ ఆ వెబ్ సిరీస్ పేరెంటో తెలుసా.. ? ఇన్?స్పెక్టర్ రిషి. టాలీవుడ్ హీరో నవీన్ చంద్ర ప్రధాన పాత్రలో నటించిన హారర్ క్రైమ్ థ్రిల్లర్ వెబ్ సిరీస్ ఇది. తెలుగుతోపాటు తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషలలో ఈ సినిమాను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఇందులో సునయన, కన్నా రవి, మాలిని జీవరత్నం, కుమారవేల్, మిషా ఘోషాల్ కీలకపాత్రలు పోషించారు. గతేడాది అమెజాన్ ప్రైమ్ వీడియో ఓటీటీలో విడుదలైన ఈ సీరిస్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ముఖ్యంగా తమిళంలో మాత్రం అత్యధికంగా చూసిన వెబ్ సిరీస్ ఇదే. ఐఎండీబీలో 7.2 రేటింగ్ సాధించిన ఈ హారర్ వెబ్ సిరీస్.. అటు తెలుగులోనూ స్ట్రీమింగ్ అవుతుంది. నిజానికి ఇది క్రైమ్ థ్రిల్లర్ స్టోరీ. కానీ ఈ వెబ్ సిరీస్ కు హారర్ సైతం జత చేశారు. ప్రతి క్షణం ఈ సిరీస్ గ్రిప్పింగ్ గా ఉంటూ ఆసక్తిని కలిగిస్తుంది. జానర్లు ఎక్కువగా ఉన్నా.. ఆద్యంతం ఆసక్తిని కలిగిస్తుంది. ఈ చిత్రాన్ని డైరెక్టర్ నందీని ఎస్జే తెరకెక్కించారు.




# హీరోయిన్ త్రిష సంచలన కామెంట్స్..



తొలిఅడుగు, సినిమా : టాలీవుడ్ హీరోయిన్ త్రిష ఇప్పుడు సెకండ్ ఇన్నింగ్స్ లో దూసుకుపోతుంది. తెలుగు, తమిళం, మలయాళం భాషలలో బ్యాక్ టూ బ్యాక్ హిట్స్ అందుకుంటూ ఫుల్ బిజీగా ఉంది. 41 ఏళ్ల వయసులోనూ కుర్ర హీరోయిన్లను సైతం టెన్షన్ పెట్టిస్తోంది త్రిష. తాజాగా ఓ స్టార్ హీరో గురించి ఆమె చేసిన కామెంట్స్ నెట్టింట వైరలవుతున్నాయి. తెలుగు హీరోయిన్ త్రిష ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. దాదాపు రెండు దశాబ్దాలుగా సినీరంగంలో చక్రం తిప్పుతుంది ఈ అమ్మడు. తెలుగు, తమిళంలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి తనకంటూ సెపరేట్ ఫ్యాన్ బేస్ క్రియేట్ చేసుకుంది. కొన్నాళ్లపాటు ఇండస్ట్రీలో సైలెంట్ అయిన త్రిష.. ఇప్పుడు సెకండ్ ఇన్నింగ్స్ లో దూసుకుపోతుంది. ప్రస్తుతం చేతినిండా సినిమాలతో ఫుల్ బిజీగా ఉంది ఈ అమ్మడు. తెలుగు, తమిళంలో వరుస సినిమాల్లో నటిస్తుంది. ఇప్పుడు త్రిష నటించిన రెండు చిత్రాలు విడుదలకు సిద్ధంగా ఉన్నాయి. మరోవైపు తెలుగులోనూ మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న విశ్వంభర చిత్రంలో నటిస్తుంది. ఇదిలా ఉంటే.. కొన్నిరోజులుగా త్రిష పేరు వార్తలలో మారుమోగుతున్న సంగతి తెలిసిందే. రెండు దశాబ్దాల సినీప్రయాణంలో సినిమాల కంటే ఎక్కువగా వ్యక్తిగత విషయాలతోనే వార్తలలో నిలుస్తుంటుంది త్రిష. స్టార్ హీరోలతో ఆమె ప్రేమాయణం అంటూ ఎన్నోసార్లు రూమర్స్ వినిపించాయి. ఇక కొద్ది రోజులుగా కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ దళపతితో ఆమె పేరు వినిపిస్తుంది. వీరిద్దరూ డేటింగ్ అని.. తర్వరలోనే త్రిష రాజకీయాల్లోకి ఎంట్రీ ఇస్తున్నారని టాక్ నడిచింది. సినిమాలను వదిలేసి పూర్తిగా రాజకీయాల్లో చేరిపోతున్నారంటూ వస్తున్న ప్రచారాన్ని ఆమె తల్లి ఖండించారు.

# నెట్టింటిని హీటెక్కిస్తోన్న హీరోయిన్..



తొలిఅడుగు, సినిమా ప్రస్తుతం ఆమె పాన్ ఇండియా హీరోయిన్. హిందీలో వరుస సినిమాలతో స్టార్ డమ్ సొంతం చేసుకున్న ఈ బ్యూటీ సౌత్ ఇండస్ట్రీలో సత్తా చాటుతుంది. తెలుగులో ఫస్ట్ మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. దీంతో టాలీవుడ్ లో వరుస ఆఫర్స్ అందుకుంటూ ఫుల్ బిజీగా ఉంది. తాజాగా క్రేజీ ఫోటోలతో నెట్టింటిని హీటెక్కిస్తోంది. ప్రస్తుతం పాన్ ఇండియా హీరోయిన్లలో ఆమె ఒకరు. నటిగా తొలి చిత్రంతోనే సూపర్ హిట్ అందుకుంది. విభిన్నమైన కథలు.. వైవిధ్యమైన పాత్రలతో బాలీవుడ్ ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. హిందీ, తెలుగులో వరుస సినిమాలతో బిజీగా ఉంది. తాజాగా ఆమె షేర్ చేసిన ఫోటోస్ నెట్టింట తెగ వైరలవుతున్నాయి. పైన ఫోటోను చూశారు కదా.. ఇంతకీ ఆమె ఎవరంటే.. ఆ బ్యూటీ మరెవరో కాదు.. హీరోయిన్ జాన్వీ కపూర్. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ పరం సుందరి అనే రొమాంటిక్ కామెడీ చిత్రంలో నటిస్తుంది. ఇందులో బీటౌన్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా హీరోగా నటిస్తున్నాడు. కొన్ని రోజులుగా ఈ మూవీ షూటింగ్ వేగంగా జరుగుతుంది. ఈ క్రమంలోనే తాజాగా జాన్వీ షేర్ చేసిన ఫోటో చూసి నెటిజన్స్ షాకవుతున్నారు. అందులో జాన్వీ ఎర్రగా కందిపోయి.. బొబ్బలొచ్చినట్లుగా కనిపిస్తుంది. ఇన్ స్టాలో జాన్వీ షేర్ చేసిన మిర్రర్ సెల్ఫీ ఈ సంగతిని బయటపెట్టింది. అందులో జాన్వీ సంథింగ్ స్పెషల్ గా కనిపిస్తుంది.. బర్న్స్ అంటూ క్యాప్షన్ రాసింది. దీంతో జాన్వీ ఫోటోస్ పై నెటిజన్స్ విభిన్నంగా రియాక్ట్ అవుతున్నారు.

# రోహిత్ శర్మ సంచలన నిర్ణయం!




తొలిఅడుగు, ,: టీ20 ప్రపంచకప్ గెలిచిన వెంటనే పొట్టి ఫార్మాట్ కు గుడ్ బై చెప్పేశాడు కెప్టెన్ రోహిత్ శర్మ. టెస్టు, వన్డే జట్లకు నాయకత్వం వహించే సామర్థ్యం తనలో ఇంకా ఉందంటూ అప్పట్లో వెల్లడించాడు హిట్ మ్యాన్. అయితే గత కొన్ని రోజులుగా కెప్టెన్ గానే కాకుండా ఆటగాడిగా కూడా ఘోరంగా విఫలమవుతున్నాడు రోహిత్ శర్మ. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భారత క్రికెట్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ పేలవమైన ఆటతీరుపై బీసీసీఐ అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. అయినప్పటికీ ఛాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టు ను నడిపించే బాధ్యతలను రోహిత్ శర్మకు అప్పగించింది. అయితే, ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత, రోహిత్ శర్మ తన భవిష్యత్తు ప్రణాళికలను బీసీసీఐకి చెప్పాల్సి ఉంటుంది. రోహిత్ శర్మ ఇప్పుడు తన కెరీర్ చివరి దశలో ఉన్నాడు. రోహిత్ 2025 ఏప్రిల్ నాటికి 38 ఏళ్లు నిండుతాయి. ఈ క్రమంలోనే హిట్ మ్యాన్ రిటైర్మెంట్ గురించి తరచుగా పుకార్లు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే బీసీసీఐ కాస్త కఠినంగా వ్యవహరించి రోహిత్ నుంచి సరైన సమాధానం కోరింది. ఒక నివేదిక ప్రకారం, టీం ఇండియా సెలెక్టర్లు 2027 ప్రపంచ కప్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రణాళిక వేయాలనుకుంటున్నారు. ఈక్రమంలో రోహిత్ శర్మ వైఖరి కూడా స్పష్టంగా ఉండాలి. ఛాంపియన్స్ ట్రోఫీ లాంటి పెద్ద టోర్నమెంట్ తర్వాత, టీం ఇండియాలో మార్పు దశ రావచ్చని భావిస్తున్నారు. రోహిత్ శర్మ భవిష్యత్తు కూడా ఛాంపియన్స్ ట్రోఫీపై నే ఆధారపడి ఉంటుంది. ఈ టోర్నమెంట్‌లో అతను అద్భుతంగా రాణించాలి. టోర్నమెంట్ ముగిసిన తర్వాత, రోహిత్ శర్మ తన భవిష్యత్తు ప్రణాళికను దీజజ×కి సమర్పించాల్సి ఉంటుంది. ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత రోహిత్ శర్మ రిటైర్ అవుతాడా లేదా ఆటను కొనసాగిస్తాడా? అన్నది పూర్తి క్లారిటీ రానుంది. ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత తన భవిష్యత్తు ప్రణాళికలేంటో రోహిత్ నిర్ణయించుకోవాలని బీసీసీఐ సూచించింది. ఎందుకంటే రాబోయే ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్(ఔజ), 2027 ాణ× ప్రపంచ కప్ కోసం జట్టు యాజమాన్యం కొన్ని ప్రణాళికలు రచిస్తోంది. ఈ క్రమంలోనే రోహిత్ నిర్ణయం కూడా కీలకం కానుంది. ఫిబ్రవరి 20 నుంచి ఛాంపియన్స్ ట్రోఫీలో టీం ఇండియా తన పోరాటాన్ని ప్రారంభించనుంది. దీనికి ముందు, ఫిబ్రవరి 6 నుంచి భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ప్రారంభమవుతుంది. ఈ వన్డే సిరీస్‌లో కూడా టీం ఇండియాకు రోహిత్ శర్మనే నాయకత్వం వహిస్తున్నాడు. ఈ సిరీస్‌లో రాణించడం ద్వారా తనపై వస్తోన్న విమర్శలకు రోహిత్ జవాబు చెప్పాలని అతని అభిమానులు గట్టిగా కోరుకుంటున్నారు.

# అతను లేకపోతే ట్రోఫీపై ఆశలు వదులుకోవాల్సిందే!




తొలిఅడుగు, జస్ప్రీత్ బుమ్రా ఫిట్‌నెస్ అనిశ్చితి కారణంగా, భారత్ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 గెలిచే అవకాశాలు 30-35% తగ్గాయని రవిశాస్త్రి, రికీ పాంటింగ్ అభిప్రాయపడ్డారు. బుమ్రా 2024లో అద్భుత ప్రదర్శన ఇచ్చినా, గాయం కారణంగా ఆటకు దూరమయ్యాడు, దీంతో భారత బౌలింగ్ దళం దెబ్బతింటుందని విశ్లేషకులు పేర్కొన్నారు. మహ్మద్ షమీ తిరిగి జట్టులోకి రావడం సానుకూల సంకేతమని, అయితే బుమ్రా లేకుంటే యువ బౌలర్లు ఒత్తిడిని ఎలా ఎదుర్కొంటారో అనుమానంగా ఉందని క్రికెట్ నిపుణులు చెబుతున్నారు. భారత్ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో విజేతగా నిలిచే అవకాశాలు తగ్గిపోయాయా? మాజీ క్రికెటర్లు రవిశాస్త్రి, రికీ పాంటింగ్ అభిప్రాయాలను బట్టి చూస్తే, జస్ప్రీత్ బుమ్రా ఫిట్‌నెస్ అనిశ్చితి భారత జట్టు విజయ అవకాశాలను 30-35% వరకు తగ్గించవచ్చని తెలుస్తోంది. భారత క్రికెట్ జట్టు కీలక పేసర్ బుమ్రా, 2024లో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చి, ఐసిసి పురుషుల క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ తో పాటూ టెస్ట్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డును కూడా గెలుచుకున్నాడు. టి20 వరల్డ్ కప్ గెలిచిన భారత జట్టులో అతను కీలక పాత్ర పోషించాడు. అయితే, జనవరిలో ఆస్ట్రేలియాతో జరిగిన సిడ్నీ టెస్ట్‌లో వెన్నునొప్పి కారణంగా ఆటకు దూరమయ్యాడు. భారత మాజీ కోచ్ రవిశాస్త్రి తన తాజా వ్యాఖ్యల్లో, బుమ్రాను త్వరగా జట్టులోకి తీసుకోవడం పెద్ద ప్రమాదమని హెచ్చరించాడు. అతను పూర్తిగా ఫిట్ కాకుండా ఒక్క టోర్నమెంట్ కోసం అతనిని బరిలోకి దింపితే దీర్ఘకాలిక సమస్యలు ఎదురవుతాయని అన్నారు. "బుమ్రా లేకుండా భారత్ ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచే అవకాశాలు 30-35% తగ్గుతాయి. అతను ఉంటే డెత్ ఓవర్లలో అదనపు బలాన్ని అందించగలడు" అని శాస్త్రి అన్నారు. ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు.

# సెటైర్లు వేస్తున్న మిస్టర్ సైలెన్సర్!



తొలిఅడుగు, : 2025 ఛాంపియన్స్ ట్రోఫీ సమీపిస్తుండగా, పాట్ కమ్మిన్స్ తన వ్యాఖ్యలతో సంచలనం రేపాడు, ముఖ్యంగా విరాట్ కోహ్లీని టార్గెట్ చేస్తూ చేసిన సెటైర్లు వైరల్ అయ్యాయి. శుభ్‌మాన్ గిల్ ఇంగ్లాండ్ వన్డే సిరీస్‌పై మాట్లాడుతూ, ఈ సిరీస్‌ను ఛాంపియన్స్ ట్రోఫీకి ప్రిపరేషన్‌గా కాకుండా, ప్రతీ మ్యాచ్‌ను గెలవడమే ముఖ్యమని పేర్కొన్నాడు. కోహ్లీ తనదైన శైలిలో బ్యాట్‌తో సమాధానం ఇస్తాడా లేదా అనే ఆసక్తి క్రికెట్ అభిమానుల్లో పెరుగుతోంది, ఇది ఛాంపియన్స్ ట్రోఫీ ముందు మరింత ఉత్కంఠను తీసుకొస్తోంది. 2025 ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభానికి ఇంకా రెండు వారాలే ఉండగా, టోర్నమెంట్‌కు సంబంధించి ఆసక్తికరమైన పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. వన్డే ప్రపంచ కప్ డిఫెండింగ్ ఛాంపియన్‌గా ఉన్న ఆస్ట్రేలియా, టీ20 ప్రపంచ కప్ గెలిచిన భారత్ ఈ మెగా టోర్నీలో ప్రధాన ఫేవరెట్‌లుగా నిలుస్తున్నాయి. భారత జట్టు దుబాయ్‌లో తమ మ్యాచ్‌లు ఆడనుండగా, మిగతా మ్యాచ్‌లు పాకిస్తాన్‌లో జరుగుతాయి. అయితే, క్రికెట్ ప్రపంచంలో ఎప్పుడూ ఏమి జరగవచ్చో ఊహించలేం, ముఖ్యంగా ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, పాకిస్తాన్ వంటి బలమైన జట్లు పోటీలో ఉన్నప్పుడు ఫలితాలు తారుమారు అవుతూవుంటాయి. పియన్స్ ట్రోఫీ ప్రోమోషన్‌లో భాగంగా, ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమ్మిన్స్ ఒక టీవీ వాణిజ్య ప్రకటనలో ప్రత్యర్థి జట్లకు సవాలు విసిరాడు. ఈ ప్రకటనలో, అతను కెమెరా ముందు స్లెడ్జింగ్ ప్రాక్టీస్ చేస్తున్నట్లు కనిపించాడు. బెన్ స్టోక్స్, ఆలీ పోప్, విరాట్ కోహ్లీ, క్వింటన్ డికాక్‌లకు ఉద్దేశించి సెటైరికల్ కామెంట్స్ చేశాడు. విరాట్ కోహ్లీపై వ్యాఖ్యానిస్తూ, "హే కోహ్లీ, నువ్వు ఇంత నెమ్మదిగా బ్యాటింగ్ చేయడం నేను ఎప్పుడూ చూడలేదు" అంటూ అతని ఆటపై సరదాగా వ్యంగ్యంగా వ్యాఖ్యానించాడు. ఇది అభిమానుల్లో ఆసక్తిని పెంచింది, ప్రత్యేకించి కోహ్లీ తన ఆడతీరును క్రిటిక్ చేసే వారిపై ఎలా స్పందిస్తాడనే ప్రశ్న అందరికీ కలిగింది.

ఇక, ఇంగ్లాండ్ వన్డే సిరీస్ గురించి భారత వైస్ కెప్టెన్ శు భ్‌మాన్ గిల్ మాట్లాడుతూ, రాబోయే ఇంగ్లాండ్ వన్డే సిరీస్‌పై దృష్టిపెట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డాడు. అతని ప్రకారం, ఈ సిరీస్‌ను ఛాంపియన్స్ ట్రోఫీ ప్రిపరేషన్‌గా చూడకుండా, ప్రతీ మ్యాచ్‌లో గెలవడమే ముఖ్యమని స్పష్టం చేశాడు. "మేము మంచి జట్టుతో ఆడుతున్నాము. ఈ మూడు వన్డేలు మాకు చాలా ముఖ్యమైనవి. మేము దీనిని ఛాంపియన్స్ ట్రోఫీ ప్రాక్టీస్‌గా తీసుకోవడం లేదు. ప్రతి సిరీస్ ప్రాముఖ్యతను కలిగి ఉంటుంది కాబట్టి మేము ఈ సిరీస్‌ను గెలవాలని లక్ష్యంగా పెట్టుకున్నాము" అని గిల్ విలేకరులతో అన్నారు. భారత జట్టు మూడు వన్డే మ్యాచ్‌ల సిరీస్‌లో ఇంగ్లాండ్‌తో తలపడనుంది. ఈ సిరీస్ కోసం జస్ప్రీత్ బుమ్రా స్థానంలో హర్షిత్ రాణా జట్టులోకి వచ్చాడు. తొలి మ్యాచ్ గురువారం నాగ్‌పూర్‌లో, రెండో మ్యాచ్ ఆదివారం కటక్‌లో, చివరి మ్యాచ్ ఫిబ్రవరి 12న అహ్మదాబాద్‌లో జరగనుంది.

# పంత్, రాహుల్! అదృష్టం వరించేది ఎవరినో!






తొలిఅడుగు, : 2025 ఛాంపియన్స్ ట్రోఫీ కోసం భారత జట్టులో బ్యాటర్-కీపర్ ఎంపికపై రిషబ్ పంత్ మరియు కెఎల్ రాహుల్ మధ్య పోటీ మొదలైంది. రాహుల్ స్థిరత్వం మరియు క్రమబద్ధమైన ఆటను ప్రదర్శిస్తుండగా, పంత్ స్పిన్నర్లను శక్తివంతంగా తలపిస్తున్నాడు. మహ్మద్ షమీ తన అనుభవంతో పేస్ దళాన్ని నడిపించడానికి సిద్ధంగా ఉన్నాడు. ఈ సిరీస్ భారత జట్టులో కీలక ఎంపికలపై కీలక ఆధారాలను ఇస్తుంది, తద్వారా 2025 ఛాంపియన్స్ ట్రోఫీకి మరింత శక్తివంతమైన జట్టు సిద్ధమవుతుంది. 2025 ఛాంపియన్స్ ట్రోఫీకి భారత జట్టులో బ్యాటర్-కీపర్ స్థానంలో ఎవరిని ఎంపిక చేయాలనే ప్రశ్న ప్రస్తుతం చర్చకు వస్తోంది. రిషబ్ పంత్ లేదా కెఎల్ రాహుల్, ఈ ఇద్దరి ఆటగాళ్ల మధ్య ఎంపిక గమనించినప్పుడు, టీమ్ ఇండియా కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ రోహిత్ శర్మకు కఠినమైన నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. గురువారం నుండి ఇంగ్లాండ్‌తో జరిగే వన్డే సిరీస్ ఈ ఎంపికపై ఆసక్తికరమైన ఆధారాలను అందిస్తుంది. ఈ శిక్షణా సెషన్‌లో రాహుల్ తన బ్యాటింగ్ పరిమితులను పెంచే ప్రయత్నం చేస్తూ, వికెట్ కీపింగ్ కసరత్తులు కూడా నిర్వహించాడు. అతను అత్యంత ఖచ్చితత్వంతో వికెట్ కీపింగ్ చేయడానికి తన కసరత్తును పెంచుకుంటూ, భారత జట్టులో వికెట్ కీపర్‌గా తన స్థాయిని నిరూపించాడు. పంత్ బ్యాటింగ్‌పై దృష్టి పెట్టాడు. ఒంటి చేత్తో సిక్సర్లు, చీకింగ్ ర్యాంప్‌లు, తన ట్రేడ్‌మార్క్ ఫాలింగ్ స్లాగ్, రివర్స్ స్వీప్‌లను చేస్తూ స్పిన్నర్లను అశ్రద్ధగా తలపించాడు. రాహుల్ తమ దృష్టిలో క్రమబద్ధమైన ఆటను ప్రదర్శిస్తాడు, అతని స్థిరత్వం భారత టాప్ ఆర్డర్‌లో ఉపయోగకరమైనది. 2023 వన్డే ప్రపంచ కప్‌లో రాహుల్ బాగా రాణించాడు, 452 పరుగులు చేసినప్పటికీ, పంత్ అనౌన్స్ చేయని అనూహ్యత, శక్తి, పెద్ద స్కోర్లను సాధించగల సామర్థ్యం అతన్ని మరింత విలువైన ఎంపికగా మారుస్తుంది. ఇటీవల శ్రీలంకతో జరిగిన వన్డే సిరీస్‌లో, రాహుల్ 31, 0 పరుగులు చేశాడు, అయితే పంత్ మూడవ గేమ్‌లో 6 పరుగులు మాత్రమే చేయగలిగాడు. భారత జట్టు ఎంపికను కష్టతరంగా తీసుకోవడం, అందులో అయ్యర్‌కు నష్టం కలిగించే అవకాశం ఉంది. ఫాస్ట్ బౌలింగ్ విషయంలో మహ్మద్ షమీ తన అనుభవాన్ని చాటుకున్నాడు. సర్జరీ నుండి కోలుకున్న షమీ, పేస్ అటాక్‌లో భారత జట్టుకు నాయకత్వం వహించాలని భావించాడు. అతను దాదాపు గంటన్నర పాటు పూర్తి వంపులో బౌలింగ్ చేశాడు, ఈ మధ్యలో కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీతో కలిసి ఈ సవాలను ఆస్వాదించాడు. ఇక యువ బౌలర్లు హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్‌ల పనిభారం తక్కువగా ఉన్నప్పటికీ, కోహ్లీ-రోహిత్ వైట్ బాల్ తో అద్భుతమైన ప్రదర్శన చేశారు. 2023 వన్డే ప్రపంచ కప్‌లో రోహిత్ దాడి చేస్తూ తమ దూకుడును కొనసాగించాడు, కోహ్లీ అద్భుతమైన డ్రైవ్‌లతో తన క్లాసిక్ శైలిని చూపించాడు. ఈ సిరీస్ భారత జట్టులో కీలకమైన ఎంపికలపై ప్రాథమిక ఆధారాలను అందిస్తూనే, 2025 ఛాంపియన్స్ ట్రోఫీకి దారితీస్తుంది. రాహుల్, పంత్, షమీ, కోహ్లీ, రోహిత్ తదితర ఆటగాళ్ల ప్రదర్శన ఆత్మవిశ్వాసం పెంచుతుంది, మరింత కఠినమైన నిర్ణయాలను తీసుకోవడానికి వారికి అవకాశం ఇస్తుంది.